# నేడు ప్రజావాణి కార్యక్రమం నిర్వహణ

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని యథావిధిగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర శాసన సభ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని, ప్రస్తుతం శాసన సభ ఎన్నికల ప్రక్రియ ముగిసినందున ప్రజావాణి కార్యక్రమం తిరిగి యథావిధిగా కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.




# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 11 డిసెంబర్ 2023 16 పేజీలు


# గెజిటెడ్ హోదాకు నిరీక్షణ

నూతన ప్రభుత్వం కరునించేనా

వెటర్నరీ లైవ్‌స్టాక్ అధికారుల ఏళ్ల తరబడి ఎదురు చూపులు

ప్రతిపాదనలు పంపి ఏళ్లు గడుస్తున్న వైనం


పిఆర్సీలో 146 జిఓ ద్వారా మల్టిజోన్ గెజిటెడ్ పోస్టుగా ఆమోదం

పశువైద్యశాఖ డైరెక్టర్ గెజిటెడ్ స్టేటస్ కొరకు ఆమోదం తెలిపి ప్రభుత్వానికి గతంలోనే నివేదిక

స్పందించని గత ప్రభుత్వం

నూతన ప్రభుత్వం స్పందించాలని వేడుకోలు

2 లో..



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రభుత్వానికి ప్రతిపాదనలను పంపి ఏళ్లు గడుస్తున్నా పశువైద్య పశుసంవర్ధక శాఖలో పనిచేస్తున్న వెటర్నరీ లైవ్‌స్టాక్ అధికారులకు గెజిటెడ్ హోదా కల్పించకపోవడంపై మనోవేదన చెందుతున్నారు. నూతనంగా 2020 పిఆర్సీలో 146 జి ఓ ద్వారా మల్టిజోన్ పోస్టుగా ఆమోదం పొందినటువంటి వెటర్నరీ లైవ్ స్టాక్ అధికారులకు గెజిటెడ్ హోదా కల్పించాలని, వీరు అర్హులేనని పశువైద్య, పశుసంవర్ధశాఖ డైరెక్టర్, పశువైద్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీకి, మంత్రి వర్యులకు లేఖ అందజేశారు. ప్రభుత్వంపై ఎలాంటి భారంపడని సమానవేతన ఫేస్కేల్‌ల్లో జీతభత్యాలు పొందినప్పటికీ వేరే శాఖలలో గెజిటెడ్ స్థాయి ఉండి ఈ శాఖలో లేక పోవడం వలన ఈ శాఖలో పని చేస్తున్న ఉద్యోగులు తీవ్ర మనోవేదన చెందుతున్నారు.

# ఐదవ సారి ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేసిన శ్రీధర్‌బాబు



2లో...

**మంథని - ప్రభాతవార్త:** మంథని ఎమ్మెల్యేగా శ్రీధర్‌బాబు ఐదవ సారి అసెంబ్లీలో ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేసి రికార్డు సృష్టించారు. మంథని నుండి పివి నరసింహారావు 4సార్లు ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేయగా శ్రీదర్‌బాబుతో తెలంగాణ రాష్ట్ర శాసనసభలో శనివారం మంథని ఎమ్మెల్యేగా ఐదవ సారి ప్రోటెం స్పీకర్ అక్బరోద్దీన్ ప్రమాణస్వీకారం చేయించారు.

# కరీంనగర్ పార్లమెంట్ స్థానం సాధిస్తా

2 లో..

ఈ నెలాఖరు నుండి అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా సమీక్ష

ఎన్నికల ఫలితాల సరళిపై కార్యకర్తలతో చర్చిస్తా

పార్లమెంట్ ఎన్నికలకు క్యాడర్‌ను సిద్ధం చేయడమే లక్ష్యంగా నా సమీక్షలు

సంక్రాంతి తరువాత నేరుగా జనంలోకి వెళ్లేందుకు సిద్ధం

బీజేపీ గెలుపు కోసం రోడ్ మ్యాప్ రెడీ చేస్తున్నా

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** పార్లమెంట్ ఎన్నికలపై దృష్టి సారించానని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి పోటీ చేసేందుకు సిద్ధమయ్యానని, అందులో భాగంగా పార్లమెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాలపై ఫోకస్ పెట్టానని అన్నారు.



# యాసంగి సాగుకు సన్నద్ధం

16 లో..

- నారు పోసిన రైతు - పొలాలను దున్ని, సిద్ధం చేస్తున్న వైనం
- వ్యవసాయ పనుల్లో బిజీబిజీగా రైతు

**కోనరావుపేట,ప్రభాతవార్త:** యాసంగి సాగుకు రైతు సన్నద్ధం అవుతున్నాడు. ఆశల యాసంగి సాగు చేసేందుకు వరి నార్లు పోసి, పంట పొలాల్ని దున్ని, నాట్లు వేసేందుకు సర్వం సిద్ధం చేస్తున్నారు.



# గెజిటెడ్ హోదాకు నిరీక్షణ

మొదటి పేజీ తరువాయి..

రాష్ట్ర వ్యాప్తంగా 211 మంది వెటర్నరీ లైవ్ స్టాక్ అధికారులు పశువైద్య పశు సంవర్ధక శాఖలో విధులు నిర్వహిస్తున్నారు. కాగా గత 17 ఏళ్లగా వెటర్నరీ లైవ్‌స్టాక్ అధికారులుగా వివిధ జిల్లాలోని పశు వైద్య సబ్ సెంటర్ల యందు విధులు నిర్వహిస్తున్నారు.తెలంగాణ ప్రభుత్వంలో శాఖ పరమైన విధులు నిర్వహిస్తూ మూగ జీవాలకు సేవలు అందిస్తున్నారు.

పశువైద్య శాఖలో పనిచేస్తున్న వెటర్నరీ లైవ్ స్టాక్ అధికారులకు 43480118230 ద్వారా గెజిటెడ్ పే స్కేలు పొందినప్పటికి గెజిటెడ్ హోదా రాకపోవడంతో ఈ ఉద్యోగులు మనోవేదన చెందుతున్నారు.వీరితో సమాన పేస్కేలు పొంది గెజిటెడ్ హోద పొందుతున్న అసిస్టెంట్ రిజిస్ట్రార్ కోఆపరేషన్ శాఖ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, అగ్రికల్చర్ శాఖ, పశువైద్య శాఖలో గెజిటెడ్ అఫిస్ మేనేజర్, జిల్లా గ్రంథాలయ సంస్థలో గ్రేడ్ 1 లైబ్రేరియన్, వైద్యశాఖలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్, పంచాయితీ రాజ్ డిపార్ట్ మెంట్‌లో ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్, ప్రోహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్, ట్రాన్స్ పోర్ట్ డిపార్ట్ మెంట్‌లో అడ్మినిస్ట్రేటీవ్ ఆఫీసర్, సబ్ ట్రెజరి అఫీసర్‌లు, ఆరోగ్య శాఖలో కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్, గెజిటెడ్ హోదా పొందుతున్నారు. కాగా పేస్కేల్ ద్వారా నియమకం అయినప్పటికి వివిధ శాఖల వారికి గెజిటెడ్ హోద రావడం విరికి గెజిటెడ్ హోద రాకపోవడంతో అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో మార్లు ప్రభుత్వానికి, సిఎం కెసిఆర్‌కు, మంత్రులకు, వినతి పత్రాల ద్వారా విన్న మించుకున్నామని పేర్కొంటున్నారు. ఇప్పటికైన నూతన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి విరికి న్యాయం చేసి గెజిటెడ్ హోదా కల్పించి ఆదుకోవాలని కొరుతున్నారు.

**వెంటనే గెజిటెడ్ హోదా కల్పించాలి..**
**కందుకూరి పూర్ణచందర్**
**తెలంగాణ నాన్ గెజిటెడ్ వెటర్నరియన్స్ జిల్లా అధ్యక్షులు జగిత్యాల**

తెలంగాణ సీఎంగా రేవంత్ రెడ్డి పదవిభాద్యతలు చేపట్టిన సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ పశు వైద్య శాఖలో నిరంతరం 24 గంటలు పశు వైద్య సేవలు అందిస్తు రైతులకు అందుబాటులో ఉంటున్న మమ్ములను గెజిటెడ్ పేస్కేలు పొందుతున్న వెటర్నరీ లైవ్ స్టాక్ అఫిసర్లకు గెజిటెడ్ హోదా కల్పించి తగు న్యాయం చేయాలని దయతో కొరుతున్నాను.





GOVERNMENT OF TELANGANA
DIRECTORATE OF VETERINARY AND ANIMAL HUSBANDRY
TELANGANA STATE :: HYDERABAD

**నూతన ప్రభుత్వం గెజిటెడ్ హోదా కల్పించి న్యాయం చేయాలి..**
**బింగి సురేష్, తెలంగాణ నాన్ గెజిటెడ్ వెటర్నరియన్స్ రాష్ట్ర అధ్యక్షులు**



తెలంగాణ సీఎంగా పదవిభాద్యతలు చేపట్టిన రేవంత్ రెడ్డికి పశువైద్య శాఖ తరపున కృతజ్ఞతలు తెలుపుతూ ప్రభుత్వం వివిధ శాఖల అధికారులతో పాటు మాకు కూడ గెజిటెడ్ పేస్కేలు ఇచ్చి గెజిటెడ్ హోదా ఇవ్వక పోవడంతో మనో వేదన చెందుతున్నామని ఇప్పటికైన నూతన తెలంగాణ ప్రభుత్వం తక్షణమే స్పందించి మాకు గెజిటెడ్ హోదా కల్పించి తగు న్యాయం చేయాలని కోరుతున్నాను.

# కరీంనగర్ పార్లమెంట్ స్థానం సాధిస్తా

మొదటి పేజీ తరువాయి..

ప్రస్తుతం పార్లమెంట్ సమావేశాల్లో బిజీగా ఉన్నానని, ఆ సమావేశాల అనంతరం ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా నాయకులు, కార్యకర్తలతో భేటీ కానున్నానని అన్నారు. అందుకోసం నియోజకవర్గాల వారీగా విస్తృత స్థాయి సమావేశాలు ఏర్పాటు చేసి అసెంబ్లీ ఎన్నికల ఫలితాల సరళిపై సమీక్షించనున్నానని తెలిపారు. ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఏ మండలాలు, గ్రామాలు, పోలింగ్ కేంద్రాల్లో బీజేపీకి అధిక ఓటు వచ్చాయి, ఏయే గ్రామాల్లో పార్టీ సంస్థాగతంగా బలంగా ఉంది, పార్టీ అత్యంత బలహీనంగా ఉన్న మండలాలు, గ్రామాలు ఎక్కడెక్కడ ఉన్నాయి, అక్కడ పార్టీకి వచ్చిన ఓట్ల శాతం ఎంత అనే అంశాలపై లోతుగా విశ్లేషిస్తానని అన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల సమీక్ష పూర్తయిన అనంతరం మండలాల వారీగా పార్టీ కార్యకర్తలతో సమీక్షలు చేయనున్నానని, కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం 5 జిల్లాలో విస్తరించిందని, మొత్తం 40 మండలాలు, 671 గ్రామాలు ఈ నియోజకవర్గ పరిధిలో ఉన్నాయని, మొత్తం 16,51,534 మంది ఓటర్లు ఉన్నారని, ఈ నేపథ్యంలో అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా బీజేపీకి వచ్చిన ఓట్ల సరళిని విశ్లేషించ నున్నానని తెలిపారు. అనంతరం బీజేపీ బలోపేతం, పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపు కోసం యాక్షన్ ప్లాన్ రూపొందించి, అమలు చేసేందుకు సిద్ధమయ్యానని అన్నారు. అందులో భాగంగా రాబోయే 45 రోజులపాటు తన పార్లమెంట్ పరిధిలోని పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వారిని ఎన్నికలకు సన్నద్ధం చేయాలని నిర్ణయించానని, సంక్రాంతి తరువాత నేరుగా జనం వద్దకు వెళ్లేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నానని తెలిపారు.




# నన్ను ఆశీర్వదించి గెలిపించిన ప్రజలకు రుణపడి ఉంటా

**- విజయోత్సవ ర్యాలీలో ఎమ్మెల్యే నాయిని**

ప్రభాతవార్త- సుబేదారి:

నన్ను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించిన వరంగల్ పశ్చిమ ప్రజలకు రుణపడి ఉంటాయనని విజయోత్సవ ర్యాలీలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. వరంగల్ పశ్చిమ శాసన సభ్యునిగా నాయిని రాజేందర్‌రెడ్డి శాసన సభలో శాసన సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేసి మొట్టమొదటి సారిగా హన్మకొండకు వచ్చిన సందర్భంగా డిజీల్ కాలనీలో ప్రజలు నాయిని రాజేందర్‌రెడ్డికి గన స్వాగతం పలికారు. విజయోత్సవ ర్యాలీ కార్యకర్తల జనసందోహంతో డిజిల్ కాలనీ నుండి భారీ ర్యాలీతో బయలు దేరి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వరకు చేరింది. మధ్యలో ఫాతిమానగర్‌లోని మదర్ థెరిస్సా విగ్రహానికి కలెక్టర్ బంగ్లా వద్ద ఉన్న అమరవీరుల స్థూపం, ఆదాలత్ జంక్షన్ వద్ద ఉన్న అమరవీరులకు, కాలోజి జంక్షన్ వద్ద ఉన్న కాళోజి నారాయణరావు కాంస్య విగ్రహానికి,



అంబేద్కర్ సర్కిల్ వద్ద ఉన్న అంబేద్కర్ కంస్య విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ప్రజలు నన్ను ఆశీర్వదించి మీ అమూల్యమైన ఓటు వేసి నియోజకవర్గ ఎమ్మెల్యేగా నన్ను గెలిపించి నందుకు మీకు రుణపడి ఉంటాయ న్నారు. నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడు ఎల్లవేళలా అండగా ఉంటానన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను శ్రేణులను కంటికి రెప్పలా కాపాడు కుంటా నన్నారు.ఇందులో భాగంగానే సీఎం రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం పూర్తి కాగానే ఆరు గ్యారంటీలలో రెండింటిని అమలులోకి తెచ్చారని గుర్తు చేశారు. ఇందులో మొదటిది మహిళలు రాష్ట్రంలో ఎక్కడైనా ఆర్టిసర్, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉచితంగా ప్రయా ణించేందుకు తెచ్చిన పథకం అని వివరించారు. అదేవిధంగా ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంచేందుకు ఆరోగ్యశ్రీ పథకాన్ని పునరుద్దరించి పది లక్షల వరకు ఉచితంగా వైద్యం చేసుకునేలా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఈ రెండు అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మిగతా నాలుగు గ్యారంటీలను కూడా త్వరలోనే ప్రభుత్వం అమల్లోకి తీసుకు వస్తుందన్నారు. ప్రజలు స్వేచ్ఛగా జీవించేలా కాంగ్రెస్ ప్రభుత్వం చ్యలు తీసుకుంటుందన్నారు.

## ఐదవ సారి ఎమ్మెల్యేగా
# ప్రమాణస్వీకారం చేసిన శ్రీధర్‌బాబు

మొదటి పేజీ తరువాయి..



మంథని ఎమ్మెల్యేగా శ్రీధర్‌బాబు 5వ సారి ఎన్నికకావటంతో అసెంబ్లీలో ఎమ్మెల్యేగా శ్రీధర్‌బాబు ఐదవ సారి ప్రమాణస్వీకారం చేశారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి శ్రీధర్‌బాబు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కలిసి అసెంబ్లీకి వచ్చారు. ఈసందర్బంగా మంథని నియోజకవర్గం కాంగ్రెస్ కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని శ్రీదర్‌బాబు కుటుంబ సభ్యులతో పాటు పలువురు గ్యాలరీలో కూర్చోని వీక్షించారు.

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న
# ఎమ్మెల్యే నాయిని

ప్రభాతవార్త- బాలసముద్రం:

వరంగల్ పశ్చిమ శాసన సభ్యులుగా నాయిని రాజేందర్‌రెడ్డి శాసనసభలో ప్రమాణ స్వీకారం చేసి మొట్టమొదటి సారిగా హన్మ కొండకు వచ్చిన సంద ర్భంగా నాయిని రాజేం దర్‌రెడ్డి తన కుటుంబ సభ్యు లతో కలిసి భద్రకాళి అమ్మవారిని దర్శించు కున్నారు.

# కోటగుళ్లలో ఘనంగా కార్తీక వనభోజనాలు, సామూహిక వ్రతాలు

గణపురం, డిసెంబర్ 10, ప్రభాతవార్త

మండలకేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవానీ సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో కార్తీకమాస ఉత్స వాలలో భాగంగా ఆదివారం ఆలయ ప్రాంగణంలోని ఉసిరి, మారేడు వృక్షాల వద్ద సామూహిక సత్యనారాయణ వ్రతాలు కార్తీక వనభోజనాలను కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడు నిర్వహించే పూజా కార్యక్రమాలలో భాగంగా సామూహిక సత్యనారాయణ వ్రతాలు, వన భోజనాలను నిర్వహించారు. ఈసందర్భంగా వేద పండితులు గోవర్ధన వేణు గోపాలచార్యులను ఆలయ అర్చకులు ముసు నూరి నరేష్‌లను ఘనంగా సన్మానించి పట్టు వస్త్రాలను అందజేశారు.

# నేడు గ్రీవెన్స్‌డే నిర్వహణ

మహబూబాబాద్,డిసెంబర్10,ప్రభాతవార్త

ఈ నెల 11న సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో గ్రీవెన్స్‌డే నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ శశాంక ఆదివారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలు, విజ్ఞప్తులు పరిష్కరించేందుకు ధరఖాస్తులు అందించవచ్చన్నారు.

# ఆర్టీసి కార్మికులను కాపాడుకుంటాం

ప్రభాతవార్త- బాలసముద్రం:

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ఆర్టీసి కార్మికుల పాత్ర కీలకమని వారిని కాపాడుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని టీఎంయు ఫౌండర్ అశ్వద్ధామరెడ్డి అన్నారు. ఆదివారం వీఎస్టీ రోడ్‌లోని యూనియన్ ఆఫీస్‌లో టీఎంయూ రాష్ట్ర కార్యవర్గ సమావేశం కార్మికుల సమస్యలపై, యూనియన్ విస్తరణ, బలోపేతంపై ఆర్టీసి వీలీనం, యూనియన్‌ల ఎంట్రీపై చర్చ జరిగింది. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో ఆర్టీసిని ఆగం చేసిందని రాష్ట్ర కమిటీ అభిప్రాయపడింది. ఎన్నికలు నిర్వహించాలి... యూనియన్‌లు తీసుకురావాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించింది నూతన ప్రభుత్వం ఏర్పడడం సంతోషం వ్యక్తం ఏసింది. మీటింగ్ తరువాత రవాణా శాఖ మంత్రిని అశ్వద్ధామరెడ్డి ఆధ్వర్యంలో కలిసారు. కాంగ్రెస్ గెలుపులో ఆర్టీసి కార్మికుల పాత్ర ఎంతో ఉందని మంత్రి పేర్కొన్నారు. ఆర్టీసిని ఉద్యోగులందరిని కాపాడుకుంటామని మంత్రి అన్నారు. ఉద్యమనాయకుడు పొన్నం ప్రభాకర్ ట్రాన్స్‌పోర్ట్ మంత్రి కావడం సంతోషంగా రాష్ట్ర కమిటీ సంతోషం వ్యక్తం చేసింది. తెలంగాణ ఉద్యమంలో పొన్నం ఎంతో పనిచేశారని పేర్కొన్నారు. పొన్నమ్‌ను ట్రాన్స్‌పోర్ట్ మంత్రిగా అవకాశం ఇచ్చినందుకు సీఎంకు ధన్యవాదాలు తెలిపారు.

# బీఆర్ఎస్ నియతృత్వ అరాచక పాలనకు ప్రజలు చమరగీతం

**-సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కెకె మహేందర్‌రెడ్డి**
**- కెకెకు క్యాబినెట్ హోదా కల్పించాలని మండల కార్యకర్తల ఏకగ్రీవ తీర్మానం**

గంభీరావుపేట, ప్రభాతవార్త:



బీఆర్ఎస్ ప్రభుత్వ నియతృత్వ అరాచక పాలనకు రాష్ట్ర ప్రజలు చమరగీతం పాడారని సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కెకె మహేందర్‌రెడ్డి ఆరోపించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహ్మద్ హమీద్ అధ్యక్షతన ఆదివారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ముందుగా కెకెకు ఎమ్మెల్సీ ఇచ్చి క్యాబినెట్ హోదా కల్పించాలని మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు ఏకగ్రీవ తీర్మాణం చేశారు. ఈ సందర్భంగా కెకె మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ పదేళ్ల బీఆర్ఎస్ హాయంలో రాష్ట్రంలోని ఏ ఒక్క వర్గం సంతోషంగా లేరని, సంతోషంగా ఉన్నది వారి కుటుంబంలోని నల్గురు వ్యక్తులేనని మండిపడ్డారు. ఏ పథకం వచ్చిన బీఆర్ఎస్ పార్టీలోని నాయకులు, కార్యకర్తలు మాత్రమే లబ్దిపొందారన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను అరెస్టులు చేసి కేసులు నమోదు చేసిన భయపడకుండా సైనికుల్లా పోరాడి కాంగ్రెస్ పార్టీని గద్దెనెక్కించారన్నారు. రాక్షస పాలనకు విసుకుచెంది ప్రజలు మార్పు కోరి విలక్షణ తీర్పు ఇచ్చారన్నారు. మద్యం, డబ్బులు పంకుండా గెలుస్తానని ప్రగల్బాలు పలికిన కెటిఆర్ మద్యం, డబ్బులు పంచడంతో పాటు సంఘాల వారిగా సమావేశాలు నిర్వహించి వారిని ప్రలోభలాకు గురిచేశారని ఆరోపించారు. ఇంత చేసిన 244426 ఓటర్లున్న నియోజక వర్గంలో ఎందుకు మొత్తం ఓట్లు సాధించలేకపోయారని ప్రశ్నించారు. కెటిఆర్ ఇసుకమాఫీయా, ల్యాండ్ మాఫీయా చివరకు డ్రగ్స్ మాఫీయాను పెంచి పోషించారని ఎద్దేవ చేశారు. మాట ఇచ్చి మడుమతిప్పని కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రం ఇచ్చారని, అదేవిధంగా సోనియా ఇచ్చిన ఆరు గ్యారంటీలను విశ్వశించి తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టారన్నారు. ఒడిపోయినంత మాత్రాన పారిపోనని, అత్మగౌరవంతో ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలలో మాట తప్పకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేసిన రోజునే రెండు గ్యారంటీలు అమలు చేశారని, వంద రోజుల్లో మరో నాల్గు గ్యారంటీ పథకాలు అమలు చేస్తారన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరిస్తూ అత్యధిక స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకునే విధంగా ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు పాపగారి రాజుగౌడ్, సీనియర్ నాయకులు గడ్డం నర్సయ్య, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి, బ్లాక్ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి మూల రాంచంద్రారెడ్డి, ఎంపీటీసీ పర్శరాములు, నాయకులు ఒరుగంటి నర్సింలు, పిట్ల వెంకటి, కిషన్‌గౌడ్, ఎర్ర వేణు, సత్యం, పంతం సురేష్, గుర్రం రాజుగౌడ్, తిరుపతిగౌడ్, అంజాగౌడ్, యాదుల్లా, మల్యాల రాజువీర్, గుడికాడి కుమార్, గోపగారి లక్ష్మినారాయణగౌడ్, భూమరాజం, జంగం రాజులతో పాటు మండలానికి చెందిన పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సెల్ టవర్ నిర్మాణాన్ని నిరసిస్తూ కాలనీవాసుల నిరసన

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండల కేంద్రంలోని పోలీస్ క్వార్టర్స్‌లో నిర్మిస్తున్న సెల్ టవర్ నిర్మాణాన్ని నిరసిస్తూ కాలనీవాసులు ఆదివారం నిరసన వ్యక్తంచేశారు. ప్రజలు నివసించే ప్రదేశంలో సెల్ టవర్ నిర్మాణం మూలంగా వచ్చే రేడియేషన్ ప్రభావం అధికంగా ఉండి పిల్లలు మరియు పెద్దల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడే అవకాశాలున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. తక్షణం సెల్ టవర్ నిర్యాణ పనులు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఇట్టి విషయమై జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీని కలిసి వినతిపత్రం సమర్పించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాలనీవాసులు సంతోష్‌చారి, మనోజ్, మహేష్‌రెడ్డి, రాజిరెడ్డి, రమేష్, కృష్ణారెడ్డి, కోటయ్యగారి శ్రీనివాస్‌రెడ్డి, నేవూరి బాల్‌రెడ్డిలతో పాటు పలువురు కాలనీ మహిళలు పాల్గొన్నారు.

## నర్సింగరావు శ్రీనివాస్‌ల సంతాప సభ

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కేంద్రం లోని ఇందిరాభవన్‌లో స్వర్గీయ ఎనుముల పెల్లి నర్సింగరావు స్వర్గీయ అనుమల్ల (కోర్టు) శ్రీనివాస్ సంతాప సభ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి. వారితో పాటు ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకులు మైనార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు వివిధ హోదాలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

## ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను కలిసిన కలిసిన అబ్బాపూర్ కాంగ్రెస్ నాయకులు

జూలపల్లి,ప్రభాతవార్త :



జూలపల్లి మండలం అబ్బపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం రోజున ధర్మపురి ఎమ్మెల్యేగా నూతనంగా ఎన్నికైన సందర్భంగా లక్ష్మణ్‌కుమార్‌ను కాంగ్రెస్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అబ్బాపూర్ గ్రామశాఖ అధ్యక్షులు పెద్దిరెడ్డి కృష్ణారెడ్డి,కొమ్మ రాజేశం,జక్కని మల్లేశం,గన్ను గంగారెడ్డి,అనిల్,రవి, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయిలో 12న శ్రీ మద్భాగవద్గీత కంఠస్తం పోటీలు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లాలోని ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల విద్యార్థిని,విద్యార్థులకు తిరుమల తిరుపతి దేవస్థానం,హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో భగవద్గీత 3వ అధ్యాయం కర్మయోగంలో కంఠస్తం పోటీలు నిర్వహిస్తున్నట్లు టిటిడి హింధూ ధర్మ ప్రచార పరిషత్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కృష్ణమూర్తి,జగిత్యాల జిల్లా కన్వీనర్ మంచాల జగన్,గీతా సత్సంగ్ కార్యదర్శి పాంపట్టి రవీంధర్,ధర్మాచర్య గౌరి శ్రీనివాస్‌లు తెలియజేశారు.ఈ పోటీలు డిసెంబర్ 12న ఉదయం 9 గంటలకు జగిత్యాలోని గీతాభవనంలో ఈపోటీలు నిర్వహిస్తారు.6,7 తరగతుల విద్యార్థిని,విద్యార్థులకు 8,9 తరగతుల విద్యార్థిని,విద్యార్థులకు వేరువేరుగా ఈ పోటీలు నిర్వహిస్తారు.ఇందుకోసం ఆయా పాఠశాలల యాజమాన్యం ప్రతిభ గల విద్యార్థిని విద్యార్థుల వివరాలను డిసెంబర్ 10వ తేది సాయంత్రం 5 గంటల లోపు తెలియజేయండి.దీనికి సంబందించి మరిన్ని వివరాలకు 9441790725,9885176157,9440152525,9440070552 నంబర్‌లను సంప్రదించగలరు.అదే విధంగా భగవద్గీతలోని 700 శ్లోకాలు వచ్చిన వారికి 18 సంవత్సరాల లోపు వారికి ఒక విభాగంగాను,18 సంవత్సరాలు పైబడిన వారకి మరో విభాగంగాను పోటీలు నిర్వహిస్తారు.ఈ పోటీలలో విజేతలైన వారికి ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులు వరుసగా రూ.1000,రూ.750,రూ.500 నగదుతో పాటు ప్రశంసాపత్రం టిటిడి పక్షాన అందిస్తారు.

## నేరాలు-దారుణాలు

## బేగంపేటలో వడ్ల లారీ బోల్తా తప్పిన ప్రమాదం

రామగిరి-ప్రభాతవార్త



మండలంలోని బేగంపేట ప్రదాన రహదారి హనుమాన్ ఆలయం మూలమలుపు వద్ద శనివారం రాత్రి వడ్ల లోడ్ తో వస్తున్న లారీ అదుపు తప్పి ప్రక్కనే గల ఇంటిపై బోల్తా పడింది.ఆ సమయంలో ఇంట్లో ఎవరు లేకపోవడంతో తృటిలో ప్రమాదం తప్పింది.ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ వరి దాన్యం కొనుగోలు కేంద్రం నుంచి వడ్ల బస్తాల లోడ్ వస్తుండగా డ్రైవర్ అజాగ్రత్తగా నడపడంతో ఈ ప్రమాదం జరిగిందని వెంటనే లారీ డ్రైవర్ అక్కడి నుంచి పరార్ అయినట్లు స్తానికులు తెలిపారు.లారీ బోల్తా పడిన ప్రమాదంలో గ్రామానికి చెందిన కెక్కర్ల కుమార్ ఇల్లు పూర్తిగా బీటలు పడినట్లు బాధితుడు తెలిపాడు.

## రాష్ట్ర మంత్రులను కలిసి శుభాకాంక్షలు తెలిపిన సర్పంచులు

రామగిరి-ప్రభాతవార్త





తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రేస్ తోనే సాద్యం అని మంథని నియోజకవర్గంలోని ముస్త్యాల సర్పంచ్ రామగిరి లావణ్య,పోతారం సర్పంచ్ జాగిరి స్వప్న,ఓడేడు సర్పంచ్ బక్కారావు,మచ్చుపేట సర్పంచ్ మేడగోని సతీష్,పారుపల్లి సర్పంచ్ లక్ష్మీ,ముత్తారం సర్పంచ్ తూటి రజిత,మైలుపల్లి సర్పంచ్ కవిత,ఉప్పట్ల సర్పంచ్ నర్సయ్య,ఖమ్మంపల్లి సర్పంచ్ రమేష్ లు అన్నారు.తెలంగాణ రాష్ట్ర మంత్రులుగా శ్రీధర్‌బాబు,దనసరి అనసూయ(సీతక్క)లు ప్రమాణ స్వీకారం చేసి భద్యతలు చేపడ్డంతో వారిని హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందించి,శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రేస్ హయాంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎంతో అభివృద్ధి చెందిందని,ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో కూడా అన్ని వర్గాల అభివృద్ధి కాంగ్రేస్ తోనే సాద్యం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు.సోనియాగాంధీ నేతృత్వంలో ఇచ్చిన మాట ప్రకారం ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలోని ఆరు గ్యారెంటీల్లో రెండింటిని అమలు చేసినందుకు హర్షం వ్యకర్తం చేశారు.

# మహిళా సాధికారతకు మహాలక్ష్మీ, చేయూత కార్యక్రమాలు

కోరుట్ల, ప్రభాతవార్త





మహిళా సాధికారత కోసం మహాలక్ష్మీ, చేయూత కార్యక్రమాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, ఇట్టి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరుట్ల రెవెన్యూ డివిజినల్ అధికారి ఎస్. రాజేశ్వర్ అన్నారు. పట్టణంలోని జీఎస్ గార్డెన్స్‌లో కోరుట్ల నియోజకవర్గ స్థాయిలో మహాలక్ష్మీ, చేయూత పథకాలను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ రాష్ట్ర మహిళా సంక్షేమం కోసం కొత్తగా మహాలక్ష్మీ పథకాన్ని ప్రారం భించారని, రాష్ట్రం లోని మహిళలు, ట్రాన్స్‌జెండర్స్ ఆర్టీసీ పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉచితంగా ప్రయా ణం చేయవచ్చున్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద గతంలో ఉన్న పరిమితిని చేయూ త కింద రూ.10లక్షల వరకు ఉచితంగా వైద్య సేవలు పొందవచ్చున్నారు. ప్రత్యేకాధికారి రాజ్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మీ పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం వల్ల పేద వర్గాల కుటుంబాలకు ఆసరా అయిందని, తల్లిగారింటికి, చుట్టాల ఇళ్లకు ఉచితంగా వెళ్లిరావచ్చున్నారు. కార్యక్రమ ఇంచార్జీ నరేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మీ, చేయూత పథకాలను సద్వినియోగం చేసు కోవాలని కోరారు. అనంతరం కేక్‌కట్ చేసీ స్వీట్లు పంపిణీ చేసి, మహిళలు ఉచిత ప్రయాణ బస్సును, ఆర్డీఓ బస్సును జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి డిపో మేనేజర్ వేదవతి, అదనపు డీఎంహెచ్‌ఓ శ్రీనివాస్, కౌన్సిలర్లు, ఎంపీడీఓలు, మహిళా సంఘాల సభ్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## స్మశానవాటికలో బోరు ఏర్పాటు

కథలాపూర్, ప్రభాతవార్త



మండలంలోని భూషణ్‌రావుపేట్ గ్రామంలో గడ్డం గంగారాం-లింగమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్మశాన వాటికలో బోరు వేయించినట్లు ట్రస్ట్ చైర్మెన్ గడ్డం భూమారెడ్డి తెలిపారు. గ్రామంలోని కొన్నికుల సంఘాలకు సంబంధించిన బోరు, మోటర్ లేక నీటికి ఇబ్బందులు పడుతున్నామని సంఘ సభ్యులు తమ దృష్టికి తీసుకురాగా ట్రస్ట్ ఆధ్వర్యంలో బోర్ వేయించి, మోటర్ బిగించనున్నట్లు తెలిపారు.

## 108హోమ గుండాలతో శ్రీగండబేరుండ లక్ష్మీనృసింహ యాగం

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని ఆదర్శనగర్‌లో గల అష్టలక్ష్మీ సమేత శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో అర్చకులు గోవర్ధగిరి నర్సింహాచార్యులు, సముద్రాల శ్రీరామాచార్యులు వైదిక నిర్వాహణలో ఆదివారం శ్రీగండబేరుండ లక్ష్మీనృసింహ యాగాన్ని 1085హోమ గుండాలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, మహా కుంభారాధన చేపట్టారు. ఆలయ నిర్వాహకులు బురుగు రామస్వామి మాట్లాడుతూ ప్రతి ఏటా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొంటారన్నారు. అనంతరం హాజరైన భక్తులకు అన్నదానం చేపట్టారు. ఈ వేడుకల్లో కోరుట్ల ఆర్డీఓ రాజేశ్వర్ యాగంలో పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించుకోగా, ఆలయ పక్షాన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు సుగుణాకరాచార్యులు, సంపత్‌కుమార్, రమణాచార్యులు, అజయ్ కుమారాచార్యులు, కృష్ణ కాంతాచార్యులు, మధుసూదనాచారి, శ్రీనివాస్, రంగాచార్యులు, ఆలయ నిర్వాహకులు ఎలిశెట్టి భూంరెడ్డి, గంగాధర్, వెంకటేశ్వర్, గంగాధర్, అంజయ్యగౌడ్ , పురుషోత్తం, సతీష్, గంగాధర్, చందు, శ్రీనివాస్, వెంకట్రాములు, మహేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

## విజ్జన్నకు ఘన స్వాగతం

ఎలిగేడు,ప్రభాతవార్త :




తెలంగాణలో నవం బర్ 30 న జరిగిన ఎన్నికల్లో పెద్దపల్లి నియోజకవర్గం నుండి భారీ మెజార్టీతో గెలి చిన చింతకుంట విజయ రమణారావు శనివారం అసెంబ్లీలో శాసనసభ్యుడిగా ప్రమా ణ స్వీకారం చేసి ఆదివారం తొలిసారిగా పెద్దపల్లికి వస్తుం డడంతో గర్రెపల్లిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్య కర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి పూలదండలు వేసి స్వాగతం పలికి పెద్దపల్లి వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కార్తీక మాసన వన భోజనాలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



కార్తీక మాస వన భోజనాలు కార్యక్రమంలో భాగంగా వినాయక కిట్టీ పార్టీ ఆధ్వర్యంలో జగిత్యాల రూరల్ మండలంలోని అ ంబారిపేట్ గ్రామంలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. కిట్టీ గ్రూప్ సభ్యులు ఆలయ ప్రాంగణంలో ఆటపాటలతో ఆనందంగా గడిపారు. కార్తీక మాసంలో ఆలయాలను దర్శించడం ఎంతో శ్రేష్ఠమని పలువురు తెలిపారు. అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కిట్టీ పార్టీ సభ్యులు మహేష్, రాము, రాజేందర్, రమేష్, అశోక్, నారాయణ, రాజు, ప్రవీణ్, ఉమాపతి, పూర్ణచందర్, శ్రీనివాస్, జగన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్నను దర్శించుకున్న నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

వేములవాడ, ప్రభాతవార్త.

ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి ఆదివారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. స్వామివారికి మొక్కులు చెల్లించుకొని గర్భాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో అర్చకులు వేదొక్త ఆశీర్వచనం ఇవ్వగా ఆలయ పర్యవేక్షకులు తిరుపతి రావు స్వామివారి ప్రసాదాలను అందజేశారు.



## రామాజీపేట్‌కు చెందిన అంజనకు విశిష్ట నాట్యకళా రత్న జాతీయ పురస్కారం

రాయికల్, ప్రభాతవార్త



మండలంలో రామాజీపేట్ గ్రామానికి చెందిన బొమ్మకంటి అంజన శ్రీకూచిపూడి నాట్య కళారంగంలో విశిష్ట నాట్య కళారత్న జాతీయ గౌరవ పురస్కారం అందుకుంది. తెలుగు, వెలుగు, సాహితీ వేదిక తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, ఒరిస్సా, కర్ణాటక రాష్ట్రాలకు సంబంధించిన జాతీయ పురస్కారం విజయవాడలోని బాలోత్సవ్ భవన్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు తమ్మనపల్లి పూర్ణచంద్రచార్యులు, తెలంగాణ శాఖ తెలుగు, వెలుగు సాహితీ వేదిక చైర్మెన్ పాలోజు రాజ్‌కుమార్, న్యాయ సలహాదారులు కటుకం రాజేంద్రప్రసాద్, కుటుంబ సభ్యులు బొమ్మకంటి అంజన ్న, నాగరాజు, గౌతమి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎలిగేడు మండలం నేతకానిపల్లి గ్రామానికి చెందిన దుర్గం శ్రీనివాస్ భార్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆదివారం ధూళికట్ట సర్పంచి గొల్లె కావేరి భూమేష్‌లు వారి కుటుంబాన్ని పరామర్శించి ఫౌండేషన్ ద్వారా 3000 వేలు నిత్యవసర సరుకులు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. శ్రీనివాస్‌ది నిరుపేద కుటుంబం ఇద్దరు ఆడపిల్లలు ఉన్నందున దాతలు ముందుకు వచ్చి వీరి కుటుంబానికి ఆర్థిక చేయూతనివ్వాలని వీరు కోరారు.

# రేచపల్లి గ్రామానికి ఇచ్చిన హామీని నెరవేర్చిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**-జిల్లా కేంద్రం నుండి రేచపల్లి గ్రామం వరకు బస్సులో ప్రయాణించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**

సారంగాపూర్, ప్రభాతవార్త :





జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం రేచపల్లి గ్రామంలో గ్రామస్తులు గ్రామానికి బస్సు సౌకర్యాన్ని నిలిపివేశారని తెలపడంతో ఎన్నికలు ముగిశాక రేచపల్లి గ్రామానికి వస్తే బస్సులోనే వస్తానని గ్రామస్తులకు ఇచ్చిన హామీని ఆదివారం జిల్లా కేంద్రంనుండి గ్రామానికి స్వయంగా బస్సులో ప్రయాణించి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి హామీని నెరవేర్చారు. బస్సు వచ్చిన ఆనందంలో రేచపల్లి గ్రా మంలో డిజె పాటలతో ఊరేగింపుతో బస్సు వచ్చిన ఆనందంలో సంబరాలు చేసుకున్నారు. ఎన్నికల్లో ఓడిన గెలిచిన ప్రజల మధ్యలోనే ఉంటానని ప్రజలకు వారి సమస్యలను నెరవేరుస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలు కాంగ్రెస్ పార్టీ నెరవేరుస్తానని కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 48 గంటల్లో సోనియాగాంధీ జన్మదినం పురస్కరించుకొని మహిళలకు బస్సు ఉచితం, ఆరోగ్యశ్రీ పథకంపై పది లక్షల రూపాలయలకు పెంపుకార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు. రైతులకు బిఆర్ఎస్ 5 వేలు మాత్రమే ఇచ్చిందని కాంగ్రెస్ ఇప్పుడు 7 వేలు అందిస్తామని ఎలాంటి తరుగు లేకుండా ధాన్యం ప్రతి గింజ కొనుగోలు చేస్తామని తెలిపారు. ఇల్లు లేని ప్రతి కుటుంబానికి గృహనిర్మాణ కార్యక్రమాన్ని దుబ్బ గూడంలో గుడిసె లేకుండా ప్రతి ఒక్కరికి ఇంటి నిర్మాణాన్ని చేపడుతామని హామీ ఇచ్చారు.. ఈ కార్య క్రమంలో నాయకులు, మాజీ జెడ్పిటిసి సభ్యురాలు సరళ, కొండ్ర రామచంద్రారెడ్డి, ఎండి రాజిరెడ్డి, రంజిత్, ప్రసాద్ గౌడ్, ఆనంద్‌రెడ్డి, బొడుగం తిరువతిరెడ్డి, ఆసాది రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## ఉద్యోగ విరమణ పొందిన పోస్ట్ సూపరింటెండెంట్ సమాల రవికి సన్మానం

జగిత్యాల టౌన్, ప్రభాతవార్త :



భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో జగిత్యాల పోస్ట్ ఆఫీస్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా పనిచేసి ఈరోజు పదవి విరమణ చేసిన సమాల రవీంధర్‌ను వారి యొక్క మిత్రులు మాజీ కౌన్సిలర్ రాష్ట్ర ఉపాధ్యాక్షులు ఎసిఎస్ రాజు ఘనంగా సన్మానించారు. అక్కినపెల్లి కాశీనాథం, గదాసు భూమన్న, సీనియర్ నాయకులు అక్కినపెల్లి రవి, ఎడమల వెంకన్న, పురుషోత్తం రావు, సంపత్‌రావు, కొత్తకొండ బలన్న, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన దొంతరవేణి శేఖర్

మల్యాల, ప్రభాతవార్త :



మల్యాల మండలం మేడంపల్లి గ్రామంలో గుర్రం లచ్చయ్య అనే వ్యక్తి కొన్ని సంవత్సరాలుగా పూరిగుడిసెలో ఉండగా, ఐదుగురు సంతానంలో ఇద్దరు అంగవైకల్యంతో బాధపడుతుండగా కూలి పని చేస్తూ దుర్భర జీవితం గడుపుతుండగా, మల్యాల మండల కేంద్రానికి చెందిన ముదిరాజ్ యువజన సంఘం అధ్యక్షులు దొంతరవేణి శేఖర్ స్పందించి వారికి ఆదివారం రోజు తన వంతు సహాయాన్ని అందజేశారు. ఈ మేరకు కుటుంబానికి నెలకు సరిపడా 50 కిలోల బియ్యం నిత్యవసర వస్తువులుతో పాటుగా నగదు రూ.3001 ఆర్థిక సహాయాన్ని అందజేసి మానవత్వాన్ని చాటుకున్నాడు. కార్యక్రమంలో మల్యాల వార్డు సభ్యులు సంకుర్తి నరేష్, నాయకులు గుర్రం లచ్చయ్య, నాగుల జగదీష్, స్వాతిరాజు, కీసరి చందు, కొక్కెర మల్లేష్, రౌతు రవి, నిమ్మ గంగాధర్, గుర్రం శేఖర్, అశోక్, పిట్టల సుదర్శన్ దండు ప్రవీణ్ పాల్గొన్నారు.

## ఘనంగా సుదర్శన యాగం

జగిత్యాల అర్బన్, ప్రభాతవార్త :



స్థానిక చింతకుంట చెరువు సమీపంలోని శ్రీసూర్య నారాయణ, ధనలక్ష్మి సహిత శ్రీ ధన్వంతరి దేవాలయంలో కార్తీక మాసం ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అరుదైన సుదర్శన యాగం అంగరంగ వైభవంగా జరిగింది. 21 కుండాలు 63 జంటలతో 25 మంది వేద పండితులు వేదమంత్రాలు చదువుతూ ఉంటే యాగం అద్భుతంగా జరిగింది. వందలాది మంది భక్తులు ఈ యాగం అత్యంత భక్తశ్రద్ధలతో తిలకించారు. అనంతరం ప్రసాదాలు, అన్నప్రసాదం అందించారు. ఈనాటి కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు డా. రాజన్న, పొల్సేపు శంకర్, అరుణ, గట్టు రాజేందర్, సామాజిక కార్యకర్త తవుటు రాంచంద్రం, ఆలయ ప్రధాన అర్చకులు చిలుక ముక్కు నాగరాజుశర్మ, విష్ణుశర్మ, విజయ్‌కుమార్, భాను ప్రకాష్, భార్గవ్, శరత్, వేణుబృందం, చంద్రశేఖర్, సుబ్బారావు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణకై ఛలో ఢిల్లీ సక్సెస్ చేయండి

**టిమాదిగ జెఎసి జిల్లా అధ్యక్షులు దుబ్బయ్య**

జగిత్యాల టౌన్, ప్రభాతవార్త :



ఎస్సీ వర్గీకరణ సాధనకై ఈనెల 18,19 తేదిలలో చేపట్టిన ఛలో ఢిల్లీని విజయవంతం చేయాలని తెలంగాణ మాదిగ జెఎసి జగిత్యాల జిల్లా అధ్యక్షులు మేడపట్ల దుబ్బయ్య పిలుపునిచ్చారు. ఆదివారం జగిత్యాల ప్రెస్‌క్లబ్‌లో దుబ్బయ్య ప్రకటన విడుదల చేశారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలనే డిమాండ్‌తో తెలంగాణ తొలి ఎస్సీ కార్పొరేషన్, మాదిగ జెఎసి రాష్ట్ర అధ్యక్షులు పిడమర్తి రవి పిలుపుతో ఈనెల 18,19 ఛలో ఢిల్లీకి పిలుపునిచ్చారని మాదిగ సోదరులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిరసన దీక్ష, మహాధర్నా కార్యక్రమాలుంటాయని దుబ్బయ్య పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామని ప్రధానిమోదీ ప్రకటించి 9 ఏండ్లు గడుస్తున్నాయన్నారు. తిరిగి మోదీ కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్నాడని మాదిగ సోదరులు, విద్యావంతులు, యువత, మేధావులు, ప్రజాప్రతినిధులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని మేడపట్ల దుబ్బయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాదిగ జెఎసి నాయకులు గాలిపెల్లి అభి, కొలిపాక చందు, తోట నందు, సువాన్, ప్రేమ్‌సాగర్, జశ్వంత్, విగ్నేష్, రాజ్, గణేష్, కృష్ణ తదితరులు ఉన్నారు.

## కొండగట్టు అంజన్నకు 116 టెంకాయలతో మొక్కు చెల్లించిన సత్యం అభిమాని

మల్యాల, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని, చొప్పదండి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా కాంగ్రెస్ అభ్యర్థి మేడిపల్లి సత్యం విజయం సాధించాలని కోరుతూ మల్యాల మండలం తాటిపర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కంచర్ల లక్ష్మాచారి ఆదివారం రోజు ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు అంజన్నక్షేత్రంలో 116 టెంకాయలు కొట్టి మొక్కు చెల్లించుకున్నాడు. ఈ కార్యక్రమానికి ముందుగా ఎమ్మెల్యేగా గెలిచిన సత్యంచే 5 టెంకాయలను కొట్టించి అనంతరం మిగితాలను కొట్టి తన అభిమానాన్ని చాటుకున్నాడు.

## న్యాయ శాస్త్రంలో పట్టా పొందిన మల్యాల యువతి

మల్యాల, ప్రభాతవార్త :



మల్యాల మండల కేంద్రానికి చెందిన మునుగూరి అనూష మూడు సంవత్సరాల న్యాయ శాస్త్ర విభాగంలో పట్టుదలతో చదివి ఉత్తీర్ణత సాధించి పట్టా సాధించింది. కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీలో 2020లో ఎల్ఎల్‌బి కోర్సులో చేరి 2023లో ఉత్తీర్ణత సాధించగా, ఈ మేరకు ఆమె హైదరాబాద్‌లోని తెలంగాణ హైకోర్టులో గల బార్ కౌన్సిల్‌లో కూడా సభ్యత్వం తీసుకుంది. ఇదిలా ఉండగా, మల్యాలకు చెందిన యువతి ఎల్ఎల్‌బిగా రాణించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## నృసింహుడిని దర్శించుకున్న తీన్మార్ మల్లన్న

ధర్మపురి, ప్రభాతవార్త :



ధర్మపురి శ్రీలక్ష్మి నృసింహస్వామి ఆలయాన్ని ఆదివారం తీన్మార్ మల్లన్న దర్శించుకొని పూజలు నిర్వహించారు. ధర్మపురి రాగానే గోదావరి నదికి పూజలు నిర్వహించిన అనంతరం లక్ష్మి నరసింహస్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ధర్మపురి నియోజకవర్గంలో అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ గెలుపుకోసం ప్రచారం నిర్వహించగా, లక్ష్మణ్‌కుమార్ గెలిస్తే తను నరసింహస్వామి ఆలయానికి 100 కొబ్బరికాయలు కొడతానని మొక్కుకోగా, దేవాలయ దర్శనం అనంతరం 100 కొబ్బరికాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థానం ఈవో శ్రీనివాస్, తీన్మార్ మల్లన్నకు స్వామివారి చిత్రపటంతో పాటు ప్రసాదాన్ని అందించారు.

# నాది పశులపాక లాంటి జీవితం

**-బిషప్ రూబెన్ మార్క్**

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త : నాది కూడా పశువుల పాక లాంటి జీవితమేనని కరీంనగర్ దయాసిస్ బిషప్ రూబెన్ మార్క్ తెలిపారు. ఆదివారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని సిఎస్ఐ కంపౌండ్‌లో గత రెండు రోజులుగా జరుగుతున్న సెంటినరీ ఏసుక్రీస్తు జన్మదిన జాతర మహోత్సవం వేడుకల్లో భాగంగా వివిధ గ్రామాల నుండి క్రైస్తవ భక్తులు మండల కేంద్రంలోని సిఎస్ఐ చర్చి కంపౌండ్‌లోకి చేరుకున్నారు. జాతర సంస్కృతిక కార్యక్రమాలు ఎంత గానో కనువిందు చేశాయి. చిన్నారుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. ముఖ్య అతిథిగా హాజరైన బిషప్ రూబెన్ మార్క్ దైవ సందేశాన్ని అందించారు. ఏసుక్రీస్తు ప్రభువు పశువుల పాకలో జన్మించిన మహాజ్ఞాని అని కొనియాడారు. గొప్ప దేవుడైన యేసయ్య పశువుల పాకలో జన్మించడం తగ్గింపుకు నిదర్శనమన్నారు. ఆయా గ్రామాల ప్రజలు ఈ జాతరలో పాల్గొని ప్రత్యేక గీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఏసిటిసి అసిస్టెంట్ దైవ సేవకులు నిరంజన్, జగిత్యాల గ్రూప్ చైర్మెన్ జీవరత్నం, పాస్టర్ బాబురావు, గిద్యోను, బలిపీఠం, భీమ్‌రాజ్, ఇమ్మానియాల్, ప్రమోద్, అమృతరాజ్, గంగాధర్ పాల్గొన్నారు.

# సౌదీ ఆరేబియాలో అనారోగ్యం పాలైన మల్లాపూర్ వాసి

**-ఇండియాకి రప్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి**

మల్లాపూర్ - ప్రభాతవార్త : మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన గొట్టిపడుత రాజుగౌడ్ అనే వ్యక్తి గత సంవత్సరం క్రితం ఉపాధి నిమిత్తం సౌదీ ఆరేబియా గల్ఫ్‌దేశం వెళ్ళగా కొద్ది నెలల్లోనే ఆనారోగ్యం పాలై పక్షవాతం వచ్చి ఒక చేయి ఒక కాలు పడిపోగా తోటి మిత్రులు కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా ఏమి చేయాలో తెలియక కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీర వుతు న్నారు. పొట్టకూటి కోసం కుటుం బాన్ని పోషించుకోవడానికి దేశం కాని దేశం వెళ్ళిన రాజుకు పక్షవాతం రావడంపై కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. రాజు ఆరోగ్య సంరక్షణ కోసం ఇప్పటి వరకు రూ మూడు లక్షలు ఖర్చు పెట్టామని తనను ఇండియాకి తిరిగి రప్పించడానికి అఖామకు మరో మూడు లక్షలు ఖర్చు అవుతుందని అంత స్థోమత తమ దగ్గర లేదని దాతలు ఎవరైనా ముందుకు వచ్చి ఆదుకోవాలని ప్రాధేయ పడుతున్నారు. సౌదీలో సరైన వైద్యం అందక



తండ్రికి ఏమి జరుగుతుందో అని పిల్లలు భయభ్రాంతులకు గురవుతున్నారాని అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు స్పందించి బాధితుడు రాజుగౌడ్‌ను స్వదేశానికి రప్పించేలా చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు. దాతలు ఎవరైనా స్పందించి ఆర్థిక సాయం చేయదలుచుకుంటే 9553435531కు ఫోన్ పే చేయాల్సిందిగా కోరుతున్నారు.

# ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



పట్టణంలోని చైతన్యనగర్‌లోని బండారి శివతేజ కన్నస్వామి నివాసంలో ఆదివారం అయ్యప్ప పడి పూజ ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వరునికి, సుబ్రహ్మణ్య స్వామికి, అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాలు నిర్వహించారు. కన్నస్వామి అయ్యప్పస్వామి పదునెట్టంబడి ముట్టించి అయ్యప్ప స్వామి అనుగ్రహం పొందారు. స్వామి వారి పూజకు హాజరైన పట్టణ అయ్యప్ప స్వాములు భజన కార్యక్రమాలతో అయ్యప్ప స్వామి అనుగ్రహం పొందారు. అయ్యప్పస్వామి పూజ విధానాన్ని పురోహితులు హరి పంతులు జరిపించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు చిట్టిమిల్లి శ్రీనివాస్, అనంతుల రమేష్, ఎల్మి రవి, బండారి వెంకటరమణ, ఎల్మి రవి, బండారి వెంకటరమణ, బండారి ప్రసాద్, చిలమంతుల శివకుమార్, మహిళలు పాల్గొన్నారు.

# బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షున్ని సన్మానించిన ఓబీసీ సెల్

రామగిరి-ప్రభాతవార్త



మంథని శాసనసభ్యులు దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు గెలుపు కోసం ఎన్నికల ప్రచారం మెదలైన నాటి నుండి సమయపాలన లేకుండా కష్టపడి శ్రీధర్‌బాబు గెలుపులో తనవంతు కృషి చేసిన మంథని బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ ను రామగిరి మండల ఓబీసి సెల్ అధ్యక్షులు బండారి సదానందం ఆధ్వర్యంలో వారిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల కాంగ్రేస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మిక వర్గానికి ఎన్నో నూతన హక్కులు సాధించాం ఆదరించండి

**- టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షుడు అయిలి శ్రీనివాస్**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి కార్మిక వర్గానికి గుర్తింపు కార్మిక సంఘంగా టిబిజికెఎస్ 60కి పైగా హక్కులను సాధించిందని కోల్ ఇండియాలో లేని ఎన్నో హక్కులను కూడా కార్మికులకు ఇచ్చిన చరిత్ర తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘానికి ఉందని, అటువంటి సంఘాన్ని ఎన్నుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా కార్మిక వర్గానికి ఉందని టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్ అన్నారు. ఓసిపి 3 కృషి భవన్‌లో గుర్తింపు సంఘం ఎన్నికల సందర్భంగా ఆయన ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కోల్ ఇండియాకు భిన్నంగా కారుణ్య నియామకాల పేరుతో 12వేల పైచిలుకు నూతన ఉద్యోగాలను సింగరేణి కార్మిక కుటుంబాలకు ఇవ్వడం జరిగిందని, జాతీయ కార్మిక సంఘాల ద్వారా పెండింగ్‌లో ఉన్న 3400 మందికి డిపెండెంట్‌లకు ఒకే దఫా ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని, ఎక్స్‌టర్నల్ నోటిఫికేషన్ ద్వారా 4800 ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని, మొత్తం 19 పైచిలుకు నూతన యువ ఉద్యోగులను తీసుకు వచ్చిన చరిత్ర టిబిజికెఎస్‌దని, ఇవే కాకుండా తల్లిదండ్రులకు కార్పొరేట్ వైద్యం, వన్ పర్సెంట్ పవర్ ఛార్జీల రద్దు, ఎసి పెటుట్కొవడానికి అనుమతి, అండర్ గ్రౌండ్ కార్మికులకు యూనిఫారం, 20లక్షల మ్యాచింగ్ గ్రాంట్, ఎల్లవేళలా కార్మిక వర్గానికి అందుబాటులో ఉంటూ ఎన్నో సమస్యల పరిష్కారానికి కృషి చేసిన టిబిజికెఎస్‌ను మరొక్క సారి ఆదరించాలనికోరారు. కార్యక్రమంలో నాయకులు అబ్బు శ్రీనివాస్ రెడ్డి, తోకల సమ్మయ్య, మహిపతి, రాజశేఖర్, సదయ్య, తిరుపతి, గోపాల్ రావు, వెంకటేశ్వర్లు, ఆశాలు, తాళ్ల శంకర్, సతీష్, కార్యకర్తలు, కార్మికులున్నారు.

# మెట్‌పల్లి వార్త



# నిరుపేదలకు, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మల్లాపూర్ మండలంలోని ముత్యంపేట గ్రామానికి చెందిన ఏరుకొండ బాబు-కోకిల దంపతులు కూతురు శాన్వి పుట్టినరోజు సందర్భంగా నివేదిత వృద్ధాశ్రమాన్ని ఆదివారం సందర్శించి వృద్ధుల బాగోగులు తెలుసుకుని వారికి అన్నదానం చేశారు. అనంతరం వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అనే సూక్తిని స్పూర్తిగా తీసుకుని పుట్టినరోజు వేడుకలను అనవసరపు ఖర్చులు లేకుండా సమాజానికి తోచినంత సేవ చేయాలనే ఆలోచనతో ఇలా చేసినట్లు తెలిపారు. యువత కూడా సమాజానికి సేవ చేస్తూ మిగతా వారికి ఆదర్శప్రాయంగా నిలవాలని వారు కోరారు. రాబోయే రోజుల్లో వృద్ధులందరికి ఉచితంగా మందులు పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాబు, కోకిల, నరేందర్, రాజు, ధీరజ్, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన


ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద మెట్‌పల్లికి చెందిన శ్రీమన్యు పిల్లల హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఉచిత వైద్య శిబిరంలో పిల్లల వైద్య నిపుణులు డా.మారుతిరెడ్డి చిన్నారులను పరిక్షించి ఉచితంగా మందులను అందజేశారు. ఇట్టి వైద్య శిబిరంలో 100మంది చిన్నారులకు వైద్య పరీక్షలు అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి తిమ్మని రాములు, నాంపల్లి రమేష్, తీగల శ్రీధర్‌రెడ్డి, దయాకర్, పూర్ణచంద్, సయ్యద్, రాజ్‌కుమార్, శ్రీమన్యు హాస్పిటల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన రాజన్న ఆలయ ఈవో కృష్ణ ప్రసాద్

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ ఎమ్మె ల్యే ఆది శ్రీనివాస్‌ను రాజన్న ఆలయ ఈవో కృష్ణ ప్రసాద్ ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. రాజన్న ఆలయ కండువా వేసి పుష్ప గుచ్ఛం అందిం చారు.

# కాంగ్రెస్ పార్టీ రైతులకు భరోస కల్పిస్తుంది

**-ఆరు గ్యారంటిలు అమలు చేయడం జరుగుతుంది**
**-కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి**




సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త ః

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హమిలను అమలు చేయడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి అన్నారు. అదివారం సిరిసిల్ల కాంగ్రెస్ పార్టి కార్యలయంలో నిర్వహించిన సమావేశంలో ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అన్ని గ్యారంటిలను అమలు చేయడంలో చిత్త శుద్ది ఉందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ మహిలకు ఉచిత బస్సు,అరోగ్య శ్రీలో 10లక్షల వైద్య ఖర్చులకు సహయం అందించడం జరుగు తుందని అన్నారు. రైతులకు భరోసా కాంగ్రెస్ పార్టీ కల్పించడం జరుగు తుందని అన్నారు.2లక్షల రుణ మాపి, 3లక్షలు వడ్డి లేని రుణం అందించడం జరుగుతుందని అన్నారు.ప్రభుత్వం వచ్చి రెండు రోజులలోనే 2 గ్యారంటిలను అమలు చేయడంతో గత ప్రభుత్వ నాయకులకు జిర్ణంచుక లేక పోతున్నారని అన్నారు. మెనిపెస్టోతొ పాటు గ్యారింటిలను అమలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్,మాజి జిల్లా అధ్యక్షుడు నాగుల సత్యనారయణ,గడ్డం నర్సయ్యా, కాముని వనిత,స్వరుప, చందన, వేంకటరమణ, వైద్యశివప్రసాద్, మ్యాన ప్రసాద్,దేవదాస్, ప్రశాంత్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాజన్న సిరిసిల్ల వార్త

## ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు సన్మానం

చందుర్తి, ప్రభాతవార్త.



వేములవాడ శాసన సభ్యులుగా గెలుపొందిన ఆది శ్రీనివాస్‌ను చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం సన్మానించారు. ఆది శ్రీనివాస్ ఎమ్మెల్యేగా గెలుపొందడంతోపాటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆది శ్రీనివాస్‌ను సన్మానించి, అభినందనలు తెలిపారు. బండపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి అధిక మెజారిటీ రావడంతో ఆది శ్రీనివాస్ స్థానిక నాయకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు ముస్కు పద్మ మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ కటకం మల్లేశం, మాజీ ఉప సర్పంచ్ కొండ బాలకృష్ణ గౌడ్, నాయకులు లింగంపల్లి బాబు, ఎండి.అజీం, ఏనుగుల లచ్చిరెడ్డి, పల్లపు ఇసాక్, లక్ష్మారెడ్డి, లచ్చయ్యా, అన్వర్, ఆనందం, గోపి, కరుణాకర్, హన్మంత్, రాజు తదితరులున్నారు.

# ఇచ్చిన హామీ నిలబెట్టుకోవడం సిఎం రేవంత్ రెడ్డికే సాధ్యం

**- పెద్దపల్లి బస్టాండ్ ప్రాంగణంలో లాంఛనంగా మహాలక్ష్మి పథకం ప్రారంభించిన ఎమ్మెల్యే చింతకుంట విజన్న**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



రాష్ట్రంలో మహిళల సాధికారతకు పెద్దపీట వేయాలని, ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన మహాలక్ష్మి పథకాన్ని ఇచ్చిన మాటకు కట్టుబడి ఆదివారం పెద్దపల్లి బస్టాండ్ ప్రాంగణంలో మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు లాంఛనంగా ప్రారంభిం చారు. అనంతరం ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు ఆర్టీసీ బస్సులో మహిళలతో కలిసి ప్రయాణించారు. ఏవైతే మ్యాని ఫెస్టోలో పొందుపరిచిన ఆరు గ్యారెంటీ పథకాల అమలుకై తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఎఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా మహిళల కోసం ప్రత్యేకంగా ఉచిత బస్సు ప్రయాణం అమలు చేశారని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం ఎంతో సంతోషకరంగా ఉందని ఎమ్మెల్యే విజయ రమణా రావుతో పేర్కొన్నారు. అంతేగాకుండా పేద మధ్య తరగతి తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబాలకు ఆరోగ్యశ్రీ పథకం కింద 10లక్షల రూపాయలు వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందని అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం అందించేందుకు నూతన ప్రభుత్వం అమలుకు కృషి చేస్తుందని చింతకుంట విజయ రమణా రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి యాట దివ్య రెడ్డి, మహిళా అధ్యక్షురాలు ఈర్ల స్వరూప, మహిళా కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

**- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు**
**- పెద్దపల్లి ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసి పెద్దపల్లికి వచ్చిన చింతకుంట విజయ రమణారావు కాంగ్రెస్ శ్రేణుల ఘన స్వాగతం**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి నుంచి ప్రారంభమైన విజయోత్సవ ర్యాలీ సుల్తానాబాద్, పెద్దపల్లి పట్టణ ప్రధాన కూడలీల నుంచి బస్టాండ్ మీదుగా వేలాది మందితో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీతో కొనసాగింది. ప్రమాణ స్వీకారం చేసి మొదటి సారిగా పెద్దపల్లికి రావడంతో ఎమ్మెల్యే విజయ రమణారావును కాంగ్రెస్ నాయకులు పూలమాలలతో శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణా రావు మాట్లాడుతూ పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించిన నియోజక వర్గ ప్రజలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సోనియా గాంధీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీపథకాలను నియోజక వర్గంలోని ప్రజలకు అందేవిధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా ప్రభుత్వం ఏర్పడ్డ వెంటనే రెండు గ్యారెంటీలను అమలు చేశారని అన్నారు. 100 రోజుల్లో మిగతా 4 గ్యారెంటీలు అమలు చేసి చూపిస్తామని అన్నారు. పెద్దపల్లి బస్టాండ్‌లో మహిళ పథకం కింద మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు, జడ్పిటిసి మినుపాల ప్రకాష్ రావు, రాష్ట్ర నాయకులు కోట శ్రీనివాస గౌడ్, గోపగాని సారయ్య గౌడ్, అంతటి అన్నయ్య గౌడ్, భూషణవేణ రమేష్ గౌడ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కలవల శ్రీనివాస్, బొడ్డుపల్లి శ్రీనివాస్, సురేష్ గౌడ్, సునీల్ గౌడ్ తదితరులున్నారు.

## ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌కు ఘన స్వాగతం

పాలకుర్తి, ప్రభాతవార్త.



రామగుండం శాసన సభ్యులుగా గెలిచి మొదటి సారి హైదరాబాద్ నుంచి రామగుండంకు వచ్చిన రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్‌కు బసంతనగర్‌లో పాలకుర్తి మండల కాంగ్రెస్ నాయకులు భారీ స్వాగతం పలికారు. మధ్యాహ్నం 4గంటల ప్రాంతంలో మక్కాన్‌సింగ్ బసంతనగర్‌కు చేరుకున్నప్పటికీ ఉదయం నుంచే నాయకులు, కార్యకర్తలు బసంతనగర్ బస్టాండ్ వద్ద, హెచ్‌కెఆర్ టోల్ గేట్ వద్ద స్వాగతం పలికేందుకు తరలివచ్చారు. మక్కాన్‌సింగ్‌కు వచ్చిన అనంతరం కాంగ్రెస్ నాయకులు, శ్రేణులు, ప్రజాప్రతినిధులు ఆయనకు శాలువాలతో, పూలమాలలతో సత్కరించారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. నాయకులు పోటీ పడి శాలువాలతో, పూలమాలలతో సత్కరించారు. బసంతనగర్ కూడలి వద్ద హోటల్ గంగమ్మ, మేకల దీప, మేకల అనిల్ మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు. టపాసులు కాల్చి, నాయకులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. కేశోరాం కార్మిక నాయకులు మక్కాన్‌సింగ్‌కు రైతు నాగలి బహుకరించారు. కార్మిక నాయకులు గజమాలలతో సత్కరించి స్వీట్లు పంచుకున్నారు. మక్కాన్‌సింగ్ నాయకత్వంలో, పాలకుర్తి మండలంలో అభివృద్ధికి మరో ముందడుగు పడుతుందని నాయకులు ఆకాంక్షించారు. రానున్న రోజుల్లో మక్కాన్‌సింగ్ నాయకత్వంలో పార్టీని మరింత బలోపేతం చేసి కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు పథకాలను గ్రామ గ్రామాన పూర్తి స్థాయిలో అర్హులందరికీఅందేలా చర్యలు తీసుకుంటామని పలువురు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు పేర్కొన్నారు.

# మంత్రి శ్రీధర్‌బాబును, ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

హైదరాబాద్‌లో సోమవారం రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబును, అదేవిధంగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌ను కాంగ్రెస్ పార్టీ యైటింక్లయిన్‌కాలనీ పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేష్, 18వ డివిజన్ ఇన్‌ఛార్జి దేవనపల్లి చక్రపాణి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి పూలబొకే అందజేసి, శాలువా కప్పి ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. కలటిసిన వారిలో నాయకులు అవినాష్, సారయ్య నాయక్, పూర్ణ చందర్, సంపత్, శ్రీనివాస్, శేఖర్ తదితరులున్నారు.



# తెలంగాణ అధికార ప్రతినిధి విలేకరులకు విడుదల చేసిన లేఖ

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వ 10ఏళ్ల నిరంకుశపాలనకు ప్రజల పాతరేసి, చెత్త కుప్పలో పడేసారని, ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడినందునే.. బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపి, ప్రజలు మార్పు కోరుకుని, కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టారని, ఈ కొత్త ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా అడుగులు వేయాలని మావోయిస్టు పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్ ఆదివారం విలేకరులకు పంపిన లేఖలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో దశాబ్దకాలం పాటు ప్రజావ్యతిరేక నిరంకుశ పాలన కొనసాగించిన బిఆర్ఎస్ పార్టీని ప్రజలు 2023 అసెంబ్లీ ఈ ఎన్నికలలో చిత్తు చిత్తుగా ఓడించారని లేఖలో జగన్ పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ప్రజా ఆమోదయోగ్యమైన పాలన అందించాలని, అన్ని వర్గాల ప్రజలకు ప్రకటించిన డిక్లరేషన్‌లు ప్రజలు అంతగా నమ్మి గెలిపించలేదని, బిఆర్ఎస్ ప్రభుత్వ వ్యతిరేక ఓట్లే.. కాంగ్రెస్ పార్టీని గెలిపించాయని, 4కోట్ల ప్రజలు పోరాడి సాధించుకున్న తెలంగాణలో నీళ్లు, నిధులు, నియమకాలను ఆశించిన ప్రజలను బిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ద్వంసం చేసి, ప్రజలను నిస్సాహాయక స్థితిలోకి నెట్టివేసారన్నారు. గడిచిన 10 సంవత్సరాల కాలంలో కనీస చట్టబద్దపాలన కే ంద్రీకృతం కాలేదని, నిరంకుశ ఆనిచివేత పాలనను ప్రభుత్వం కొనసాగించారన్నారు. ప్రశ్నించిన గొంతులను నొక్కేశారని, ఉద్యోగులపై దౌర్జన్యపూరిత విధానాలను అమలు చేస్తూ వారిపై పనిభారాన్ని పెంచారన్నారు. సామ్రాజ్యవాదులు, బడా కార్పోరేట్ల భూముల దోపిడి, పాలకుల ప్రయోజనాల కోసం, నీళ్ల, నిధులను, నియమకాలను అక్రమంగా అడ్డదారిలో దారి మళ్లించారని జగన్ తన లేఖలో తీవ్రంగా దుయ్యబట్టారు. ప్రైవేటీకరణకు ప్రాధాన్యత కల్పించి, ఎన్నికల జరిగేనాటికి ఉద్యోగ నియమకాలు చేపట్టలేదని, పోస్ట్ గ్రాడ్యుయేట్ నిరుద్యోగులే రాష్ట్రంలో 25లక్షలకు పైగా పెరిగిపోయారని ఆయన తన లేఖలో పేర్కొన్నారు. నీళ్ల కోసం కేటాయించిన నిధుల్లో తీవ్ర ఆవినీతికి పాల్పడడం జరిగిందన్నారు. పేద, మధ్యతరగతి రైతుల వ్యవసాయ సాగు భూములకు నీళ్లు అందించలేకపోయారని మావోయిస్టు నేత జగన్ తన లేఖలో బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని తూర్పారా పట్టారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించిన తర్వాత బడా కార్పోరేట్ సంస్థలు, కాంట్రాక్టర్లు, కేసిఆర్ కుటుంబం ప్రభుత్వంలో కొనసాగుతున్న కొద్ది మంది తాబేదారులు కలిసి నీళ్లను, నిధులను, భూములను అక్రమంగా కుల్లగొట్టారని ఆయన పేర్కొన్నారు. నాడు సమైక్య రాష్ట్రంలో జరిగిన ఆవినీతి, అక్రమాలు, దోపిడి కంటే ఎక్కువగా నిలువు దోపిడి జరిగిందని తన లేఖలో అన్నారు. అందుకే తెలంగాణ బిఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రధానంగా కేసిఆర్, ఆయన కుటుంబంపై అన్ని వర్గాల ప్రజల్లో తీవ్ర స్థాయిలో రగిలిన ప్రజా వ్యతిరేకత, అసంతృప్తి, కోపాన్ని ప్రజలు ఓట్ల రూపంలో కేసిఆర్ కుటుంబపాలనకు చరమగీతం పాడారని జగన్ తన లేఖలో దుయ్యబట్టారు. రాష్ట్రంలో మూడోవసారి అధికారం కోసం దేశంలో బ్రాహ్మణీయ హిందూత్వ పాసిస్టు బిజెపితో రహస్య రాజకీయ అక్రమ చీకటి ఒప్పందాలను ఏర్పరచుకుని, బిఆర్ఎస్ పార్టీ ప్రజా ఉద్యమాలతో చైతన్యవంతులైన సెక్యూలర్ ప్రజలు బిఆర్ఎస్‌ను తీవ్రంగా అసహ్యాంచుకున్నారన్నారు. ఎన్నికల సమయంలో అధికార పార్టీ ఆర్థిక, రాజకీయ ప్రలోభాలు ఎన్ని పెట్టిన ప్రజలు ప్రభుత్వాన్ని చీకొట్టడంతో ఓటమి నుండి తప్పించుకోలేక కేసిఆర్ ప్రభుత్వం బొక్కబోర్ల పడిందన్నారు. ప్రజావ్యతిరేక దోపిడి అనిచివేత విదానాలను ప్రభుత్వం అమలు చేసిన ప్రజలు ఇచ్చే తీర్పు చరిత్రలో ఇదే విధంగా మిగిలిపోతుందన్నారు. ప్రజలకు ప్రత్యమ్నాయ మార్గంలేక మార్చి మార్చి అవే రాజకీయ పార్టీలను అధికారంలోకి తీసుకురావడం అనేది బాధకరమని జగన్ లేఖలో పేర్కొన్నారు.



**ప్రజలే పాలకులు.. మేము సేవకులం మాత్రమే...** ఈ మాటకు కట్టుబడలి...కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే ముందు ప్రజలకు అనేక హామీలు ఇచ్చి, అధికారాన్ని చేపట్టిందని, ప్రజాస్వామ్యానికి గ్యారెంటీ ఇచ్చి, ప్రజలకు భరోసా ఇచ్చిందని, ఉద్యోగ గ్యారెంటీ, ఉపాధి గ్యారెంటీ, ప్రభుత్వ రంగ సంస్థలలో నిరుద్యోగులకు ఉపాధి కల్పించే హామీతో పాటు ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీ రంగ విద్యార్థులకు ఉచిత విద్య అవకాశాలు కల్పించాలని మావోయిస్టు నేత జగన్ తన లేఖలో డిమాండ్ చేసారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా పదవి చేపట్టిన అనంతరం ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతూ ప్రజలే పాలకులు.. మేము సేవకులం.. అంటూ కాంగ్రెస్ పార్టీ పాలన ప్రజాస్వామ్య పాలన అన్నట్టుగా మాట్లాడిన మాటలకు కట్టుబడి ఉండాలని జగన్ తన లేఖలో పేర్కొన్నారు. ఏ పాలకులైన ప్రజలను నమ్మించడానికి పడికట్టు పదాలను వాడుతారు తప్ప,




ఇందులో ఎంత మాత్రం వాస్తవం ఉండదని జగన్ తన లేఖలో అన్నారు. పాలకులు ఎన్నికలలో గెలిచేంత వరకు ఆ మాటలను పరిమితం చేస్తారని, అధికారంలో మాత్రం ప్రజల భాగస్వామ్యం ఉండదనే విషయాన్ని సబ్బండ వర్గాల ప్రజలు గమనించాలని జగన్ తన లేఖలో విజ్ఞప్తి చేసారు. కాంగ్రెస్ పాలన ప్రజాస్వామిక పాలన అయితే ప్రజల ప్రజాస్వామిక రాజకీయ నినాదాలను పరిష్కరించమని, ప్రజలు కోరుతున్నారని ఆయన తన లేఖలో అన్నారు. అధికారం చేపట్టిన వెంటనే ఇంటలిజెన్స్, కౌంటర్ ఇంటలిజెన్స్, యాంటీ నక్సల్స్ ఇంటలిజెన్స్, ఎస్‌బిఐ, గ్రేహౌండ్స్‌లో పనిచేసి నేరపూరిత అనుభవం కల్గిన అధికారిని నియమకం వెనుక రేపటి ఉద్యమాలను అనిచివేయడానికే కదా.. అంటూ జగన్ తన లేఖలో ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎన్‌కౌంటర్లు లేని తెలంగాణను ప్రజలు కోరుకుంటున్నారు. సాధ్యమవుతుందా...? ఏళ్ల తరబడి జైళ్లలో మగ్గుతున్న రాజకీయ ఖైదీలను విడుదల చేయమని ప్రజలు కోరుతున్నారు. విడుదల చేయగలరా...? ఉద్యమ కారులపై మావోయిస్టులు అంటూ ముద్ర వేస్తూ, వారిని అక్రమ కేసులు ఇరికించి ఉపా చట్టం, ఎన్ఐఏ దాడులు కొనసాగుతున్నాయి. వాటిని నిలిపివేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారని జగన్ తన లేఖలో పేర్కొన్నారు.పౌరహక్కుల స్వేచ్చకు ఎలాంటి భంగం కలగని, కనీస చట్టబద్ద పాలన కొనసాగించమని ప్రజలు కోరుతున్నారని, రైతులకు, కౌలు రైతులకు రైతుబంధు వర్తింపజేయాలని, రైతులు పండించిన పంటలకు మండిలు ఏర్పరచి న్యాయమైన ధరలు కల్పించాలని జగన్ తన లేఖలో పేర్కొన్నారు. ధరణీ పోర్టల్‌ను రద్దు చేయాలి.. రాష్ట్రంలో భూస్వాములకు అనుకూలమైన ధరణి పోర్టల్‌ను రద్దు చేయాలని, మిగులు భూములను ప్రభుత్వ బంజర భూములను వ్యవసాయ కూలీలకు పంచాలని, ప్రాజెక్టులతో పేరుతో జరుగుతున్న పర్యావరణ విధ్వాంసాన్ని ఆపాలని, ఆదివాసి ప్రాంతాలకు స్వయంప్రతిపత్తి, జల్ జంగల్ జమిన్‌పై పూర్తిగా ఆదివాసిలకు అధికారం కల్పించాలని, పేసా చట్టాన్ని 5వ, 6వ షెడ్యూల్ చట్టాలను, ఆప్ 70చట్టాన్ని, జివో నెంబర్ 3ను అమలు చేయాలని మావోయిస్టు నేత జగన్ తన లేఖలో పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన పథకాలను అమలు చేయాలని, పేదరికంలో మగ్గుతున్న ప్రజల ఆదాయ వనరులను పెంచి, పేదరికాన్ని నిర్మూలించాలని, జీవిత భద్రతకు గ్యారెంటీ ఇవ్వాలని, సంక్షేమ పథకాల అమలు సాకు చూపి, పరోక్షంగా ప్రజలపైన పెట్రోల్, డిజీల్, నిత్యవసర ధరలు పెంచడం సరికాదన్నారు. ప్రభుత్వ విధానాలు ప్రజలకు ఆమోదయోగ్యంగా ఉండాలని మావోయిస్టు అగ్రనేత జగన్ తన సుదీర్ఘ లేఖలో ప్రభుత్వానికి వివరించారు.

## జీరో అకౌంట్ పేరిట 200 రూపాయల వసూళ్లు

### - వంట గ్యాస్‌కు, గృహలక్ష్మి పథకాలకు వర్తిస్తుందని ప్రచారం

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** జీరో అకౌంట్ పేరు చెప్పి 200 రూపాయలు వసూళ్లు చేస్తున్న ప్రైవేట్ బ్యాంక్‌పై పలువురు 100 కాల్‌కు ఫోన్ చేయగా, రంగంలోకి పోలీసులు దిగారు. వివరాల్లోకి వెళ్తే సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని గాంధీ నగర్‌లో నివాసముంటున్న శ్రీమతి అనే మహిళ సదరు ఫినో బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్‌కు పరిచయంతో గాంధీనగర్‌లోని పలువురు మహిళలకు అకౌంట్ తీసేందుకు రాగా, ఫినో బ్యాంక్‌కు సంబంధించిన ఆర్‌బిఐ అప్రూవల్ పత్రం, ఫినో ఇన్సూరెన్స్‌కు సంబంధించిన పత్రాలు అడగటంతో కంగుతిన్న ఫినో బ్యాంక్ అసిస్టెంట్ మెనేజర్ కొట్టే మహేష్ సమాధానం చెప్పలేక బిత్తరపోవడంతో మహిళలు గమనించి అకౌంట్‌ను తీసుకోలేదు. 100 కాల్‌కు ఫోన్ వెళ్లగా రంగంలోకి దిగిన పోలీసులు అసిస్టెంట్ మెనేజర్ మహేష్‌తోపాటు ఓ యువతి, ఓ యువకుడిని సుల్తానాబాద్‌లో నివాసముంటున్న మరో మహిళ హ్యూమన్ రైట్స్ సంస్థలో పని చేస్తున్నానంటూ నాకు అన్ని తెలుసు అని చెబుతూ మహిళలను ఆకట్టుకుంటున్న వారిని పోలీసులు స్టేషన్‌కు తీసుకెళ్లి వివరాలు తీసుకొని విడిచిపెట్టారు. సదరు మహిళ హ్యూమన్ రైట్స్‌లో పని చేస్తున్న గుర్తింపు కార్డు ఆంధ్రప్రదేశ్‌లోని కడపలో రిజిస్ట్రేషన్ అయి ఉన్న గుర్తింపు కార్డు పెద్దపల్లి జిల్లా మహిళా చైర్ పర్సన్‌గా మన జిల్లాలో కార్డును ఉపయోగిస్తూ పలువురిని నమ్మబలుకుతుంది. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగా గృహలక్ష్మి పథకం వంట గ్యాస్‌కు సంబంధించిన అకౌంట్ మా ఫినో బ్యాంక్‌కు వర్తిస్తుందని చెప్తున్నారని మహిళలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు లోతుగా విచారించి, ఇలాంటి వారిపై నిఘా పెట్టి బాధిత మహిళలు మోసపోకుండా చూడాలని ప్రజలు పోలీసు అధికారులను కోరుతున్నారు.




## పేదలకు వరం... రాజీవ్ ఆరోగ్య శ్రీ

### - వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



**వేములవాడ, ప్రభాతవార్త:** రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం పేదలకు ఓ వరమని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం స్థానిక ఏరియా ఆసుపత్రిలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకానికి సంబంధించిన గోడ పోస్టర్‌ను వైద్యాధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా పేదలకు రూ.10లక్షల వైద్య సహాయం అందిస్తున్నామని అన్నారు. గతంలో ఐదు లక్షల వరకే ఆరోగ్య భీమా ఉండగా, ఇప్పుడు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఆ మొత్తాన్ని మా ప్రభుత్వం పది లక్షలకు పెంచిందని అన్నారు. ఈ పథకం ద్వారా 1672 రకాల వ్యాధులకు వైద్యం అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకున్నదని చెప్పారు. ఈ పథకం ద్వారా మెరుగైన వైద్య సేవలందిస్తామని, అలాగే అర్హులైన ప్రతీ ఒక్కరూ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైద్య వృత్తి పవిత్రమైందని, వైద్యులు నిరంతరం సేవలందించాలని సూచించారు.

### మంథని మైనార్టీ బాలికల గురుకుల పాఠశాల

## ప్రిన్స్‌పాల్ ఆకస్మిక బదిలీ

**మంథని - ప్రభాతవార్త:** మంథని మున్సిపల్ పరిధిలోని కూచ్‌రాజ్‌పల్లి గ్రామం వద్ద ఉన్న మైనార్టీ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సపాల్ ఎన్. సరితను శనివారం బదిలీ చేస్తూ మైనార్టీ గురుకుల కార్యదర్శి బి. శఫియుల్లా ఉత్తర్వులు జారీ చేశారు. గత రెండున్నర సంవత్సరాలుగా మంథని మైనార్టీ గురుకుల పాఠశాలలో ప్రిన్స్‌పాల్‌గా పనిచేస్తున్న ఆమెపైన పలు ఫిర్యాదులు, ఆరోపణలు రాగా జిల్లా మైనార్టీ గురుకులాల అధికారి విచారణ జరిపి రాష్ట్ర ఉన్నతాధికారులు నివేదికను పంపించారు. కాగా శనివారం మంథని గురుకుల ప్రిన్సపాల్ సరితను కరీంనగర్‌లోని మైనార్టీ గురుకుల పాఠశాల-2 బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఆమె స్థానంలో ఎస్‌జిటిగా విధులు నిర్వహిస్తున్న స్వప్నకు ఇంఛార్జ్ ప్రిన్సపాల్‌గా భాద్యతలు అప్పగించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత తొలి బదిలీ జరుగటం విశేషం.



### మహాలక్ష్మి,చేయూత పథకాలను

## సద్వినియోగం చేసుకోవాలి

### - జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** మహాలక్ష్మి,చేయూత పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పథకాలను ఆయన నియోజకవర్గం పరిధిలోని ప్రయాణ ప్రాంగణంలో జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.అన్ని రూట్లలో మరిన్ని బస్సుల సంఖ్యను పెంచాలని,రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం మరిన్ని వ్యాధులను చేర్చాలని సూచించారు. అనంతరం మహిళలకు జీరో టికెట్‌లను ఎమ్మెల్యే అందజేశారు.ఈ కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ సుచరిత,మున్సిపల్ కమీషనర్,జిల్లా అధికారులు,కౌన్సిలర్లు,తదితరులు పాల్గొన్నారు.



# 10వ తరగతి విద్యార్థులకు మార్గ నిర్దేశం చేసిన విద్యావేత్తలు

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ నగరంలోని పద్మనగర్ పారమిత విద్యాసంస్థల ఆధ్వర్యంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు 10వ తరగతి తరువాత సీబీఎస్ఈ, స్టేట్ బోర్డ్‌లలో ఏది ఉత్తమము, ఏ కోర్సుల్లో అవకాశాలు ఏ విధంగా ఉన్నాయి అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు మాట్లాడుతూ.. విద్యార్థికి పదవతరగతి తరువాత వారు వేయబోయే ప్రతి అడుగు అంతర్జాతీయస్థాయిలో వారి వారి ఉనికి చాటుకునే విధంగా ఉండాలని లేదా గ్లోబల్ వార్మింగ్ ఫార్ట్నర్స్‌గా ఉండాలని విద్యార్థులను ఉత్తేజ పరిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన క్షేత్ర సంస్థల ప్రతినిధిగా పివి ఆర్.కే.మూర్తి మాట్లాడుతూ.. మారిన ఎన్ఈపీ విద్యా విధానంలో ఈరోజు స్టేట్ బోర్డ్ విద్యావిధానంలో మార్పుకు అడుగులు వేసే వారే రేపటి విజేతలు అవుతారని ఉద్ఘాటించారు. అలాగే డాక్టర్ పరంజ్యోతి మాట్లాడుతూ.. సీబీఎస్ఈ, సిలబస్ ఐఐటీ వంటి పోటీ పరీక్షలు ఏవి అనుకూలంగా ఉంటాయని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో 600 మంది తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొని వారి సందేహాలను అడిగి నివృత్తి



చేసుకున్నారు. ఈ సందర్భంగా పారమిత యాజమాన్యం కల్పించిన ఈ అవగాహన కార్యక్రమం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకి ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు





**తిమ్మాపూర్,ప్రభాత వార్త:** మానకొండూర్ నియోజకవర్గ శాసన సభ్యులుగా గెలుపొంది అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసి మొదటిసారిగా నియోజకవర్గానికి విచ్చేసిన డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గారికి మండల అద్యక్షులు మోరపల్లి రమణారెడ్డి ,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికారాప్రతినిధిపోలు రాము,కాల్వ మల్లేశం,గవ్వ రాజేందర్ రెడ్డి,మల్లారెడ్డిలు అలుగునూర్ చౌరస్తాలో భారీ ఘజమాలతో ఘనంగా సత్కరించారు.అలుగునూర్ చౌరస్తాకుభారీ సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు,మహిళలు చేరుకొని మంగళహరతులతో బొట్టుపెట్టి స్వాగతం పలుకగాబ్యాండ్ మేళాలతో నృత్యాలు చేస్తూ కేరింతలు కొడుతూ,బాణాసంచకాల్చి సంబారాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల అద్యక్షులు మోరపల్లి రమణారెడ్డి,కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ప్రదాన కార్యదర్శి పోలు రాము,కరీంనగర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గోగూరి నర్సింహారెడ్డి,యంపీటీసీ కొత్త తిరుపతిరెడ్డి,చెన్నబోయిన రవి,ఆశీక్ పాషా,సమద్,ఎస్,ఎల్ గౌడ్,దమ్మనవేని సురేందర్ రావు,యంపీటీసీ బండారి రాము,మల్లారెడ్డి మాచర్ల అంజయ్యగౌడ్,గంకిడి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మధ్య తరగతి మహిళల్లో ఆనందం

**- ఉచిత బస్సు ప్రయాణం - మహిళల్లో ఆనందం**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** నా కూతురు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను గుర్తించి పలు పథకాలను తీసుకువచ్చిన పథకాలు మధ్య తరగతి కుటుంబాలకు ఎంతగానో తోడ్పాటు అందిస్తాయని పలువురు మహిళలు అభిప్రాయం వ్యక్తం చేశారు.అందులో ఉచిత బస్సు ప్రయాణం మధ్య తరగతి కుటుంబాల మహిళలకు ఆర్థిక బరోసా ఇస్తుందన్నారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారం చేపట్టిన రెండు రోజులకే కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ పుట్టినరోజు సందర్భంగా మహిళలకు ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణం కార్యక్రమం చేపట్టి సోదరీమణుల హృదయాల్లో చిరస్థాయిలో స్థానం సంపాదించారని మహిళలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.మహిళలు పుట్టింటికి ఉచిత ప్రయాణం మూలంగా ఎలాంటి డబ్బులు లేకుండా సంతోషంగా వెళ్లి రావొచ్చని పేర్కొంటున్నారు.పాఠశాల బాలికలు,కాలేజి విద్యార్థినిలకు, మహిళలు, మహిళా ఉద్యోగులకు దీని వల్ల ఉచితంగా ప్రయాణం చేయడం ఆర్థికంగా లాభపడుతామని మహిళలు,ఉద్యోగులు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.



**మధ్య తరగతి కుటుంబాల మహిళలకు పెద్ద భరోసా**
**ఎన్నం మంజుల-గృహిణి,జగిత్యాల**

తెలంగాణలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర మహిళలకు ఉచిత బస్ ప్రయాణం పథకం ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.తెలంగాణ రాష్ట్రంలో మొట్ట మొదటిసారిగా ఈ ఉచిత బస్ పథకం ద్వారా మధ్య తరగతి కుటుంబాలకు ఆర్థిక సహాయం కలిగించింది.సోనియాగాంధీ జన్మదిన సందర్భంగా ప్రభుత్వం తన బాధ్యతగా పథకం నిర్వహించినందుకు సిఎంకు నా యొక్క ధన్యవాదాలు.ఈ సందర్భంగా మహిళలు చాలా సంతోషంగా ఉన్నారు.నాకు కూడా చాలా సంతోషంగా ఉంది.

**ఉద్యోగులకు ఎంతో ఊరట-హ్యాపీగా బస్సులో వెళ్లొచ్చు**
**మాదేశి శిరీష-ఉద్యోగి**



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం వల్ల మహిళా ఉద్యోగులకు ఎంతో ఆర్థిక ఊరట లభించింది.కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన మహాలక్ష్మి పథకం వల్ల మా పుట్టింటికి ఇకనుండి డబ్బులు లేకుండానే వెళ్లి రావచ్చు.నేను బస్సులోనే ఈరోజు విధులకు వెళ్లి వచ్చాను కండక్టర్ టికెట్‌కు డబ్బులు అడుగకుంటా జీరో టికెట్ ఇవ్వడం చాలా సంతోషంగా ఉంది.పెళ్లైన మహిళలు పుట్టింటికి ఉచితంగా హ్యాపిగా వెళొచ్చు.కాలేజి స్టూడెంట్స్ ఉద్యోగులకు చాలా ఆనంద పడుతున్నాం.ప్రభుత్వానికి,ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

## కరీంనగర్ వార్త

### కొండగట్టు అంజన్న క్షేత్రాన్ని

# అన్ని విధాల అభివృద్ధి చేస్తాం

**- అంజన్నను దర్శించుకున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



**మల్యాల,ప్రభాతవార్త:** తెలంగాణలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంగా భాసిల్లుతున్న మల్యాల మండలంలోని కొండగట్టు ఆంజనేయ స్వామి వారి ఆలయాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో అన్ని విధాల అభివృద్ధి జరిపిస్తామని నూతనంగా ఎన్నికైన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు.ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం అనంతరం మొదటిసారిగా ఆదివారం సాయంత్రం ఆయన కొండగట్టులోని శ్రీ స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చారు.ఈ సందర్భంగా ఆయనకు ఆలయ అర్చకులు అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.శ్రీ స్వామివారి సన్నిధిలో గతంలో కట్టిన ముడుపును చెల్లించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ,గత ప్రభుత్వం కొండగట్టు నిర్లక్ష్యం పరిచిందని,గత ఆరు నెలల క్రితమే రేవంత్‌రెడ్డి కొండగట్టుకు రావడం జరిగిందని,శ్రీస్వామివారి ఆశీస్సులతో తాను భారీ మెజార్టీతో గెలవడమే కాకుండా ప్రభుత్వం ఏర్పాటు జరిగిందన్నారు.తనపై నమ్మకంతో గెలిపించిన ప్రజలకు అందుబాటులో సేవలు అందించడమే కాకుండా కొండగట్టు ఆలయాన్ని అన్ని విధాల అభివృద్ధి పరిచి చొప్పదండి నియోజకవర్గంను రాష్ట్రంలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చి దిద్దుతానన్నారు.తన గెలుపునకు సహకరించిన ప్రజలకు పాదాభివందనం చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఇదిలా ఉండగా మొదటిసారి వచ్చిన ఎమ్మెల్యే సత్యంకు ఆలయ అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఆనందరెడ్డి,మాజీ ఎంపిపి ఆదిరెడ్డి,యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నేరెళ్ల సతీష్‌రెడ్డి,మాజీ అధ్యక్షులు లక్ష్మణచారి,ముత్యంపేట మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్,నాయకులు శనిగారపు తిరుపతి,రామాంజనేయులు,అగంతం వంశీధర్ పాల్గొన్నారు.

## నూతన మంత్రులను కలిసి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా డిప్యూటీ ట్రాన్స్‌ఫోర్ట్ కమీషనర్

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** ఐటి, పరిశ్రమలు, శాసనసభా వ్యవహారాల శాఖ మాత్యులుగా నియమితులైన దుద్దిళ్ల శ్రీధర్‌బాబుని, రవాణా, బీసీ సంక్షేమ శాఖ మాత్యులుగా నియమితులైన పొన్నం ప్రభాకర్‌ని ఉమ్మడి కరీంనగర్ జిల్లా డిప్యూటి ట్రాన్స్ పోర్ట్ కమీషనర్ మామిండ్ల చంద్రశేఖర్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలియజేశారు.



# ఈ ప్రాంత బిడ్డగా రామగుండంను అభివృద్ధి చేస్తా



**- గోదావరిఖనికి వచ్చిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం ప్రాంత బిడ్డగా ఈ ప్రాంతాన్ని తన సాయశక్తుల కృషి చేసి అభివృద్ధి చేస్తానని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. రామగుండం ఎమ్మెల్యేగా అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసినమొదటిసారి ఆదివారం గోదావరిఖని ప్రాంతానికి వచ్చిన రామగుండం ఎమ్మెల్యే మక్కానసింగ్ రాజ్‌ఠాకూర్‌కు రామగుండం కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. భారీ ర్యాలీగా బయలు దేరి గోదావరిఖని ప్రధాన చౌరస్తాకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువాలు కప్పి, పూలబొకే అందజేస్తూ, గజమాలలు వేస్తూ, శుభాకాంక్షలు తెలుపుతూ ఘన స్వాగతం తెలిపారు. ఈ



సందర్భంగా గోదావరిఖని ప్రధాన చౌరస్తా వద్ద గల మహాత్మ గాంధీ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళి అర్పించారు. రామగుండంను రాష్ట్రంలో అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతానని, నియోజక వర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తానని, అన్ని వర్గాల ప్రజలకై కృషి చేస్తానని అన్నారు. ప్రతి పేద కుటుంబానికి అండగా నిలుస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, తదితరులున్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉంటా : రేవూరి ప్రకాష్ రెడ్డి

**పరకాల, డిసెంబర్ 10, ప్రభాతవార్త**

పరకాల నియోజకవర్గంలో రాజకీయాలకతీతంగా ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజలకు అందుబాటులో ఉంటూ తన క్యాంపు కార్యాలయంలో కార్యక్రమాలు జరుగుతాయని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత పట్టణంలోని భవాని కుంకుమేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేసేందుకు సిద్దంగా ఉన్నాని, ప్రజల ఆశలకు ఆశయాలకు అనుగుణంగా సేవకుడిలా పనిచేస్తానని పేర్కొన్నారు. ఇక నుంచి నియోజకవర్గ ప్రజలు, రాజకీయ పార్టీలకు చెందిన వారు పార్టీలకతీతంగా స్వేచ్ఛగా తమ పనులు తాము చేసుకోవచ్చని తెలిపారు. గత ప్రభుత్వంలో లాగా నియోజకవర్గంలో ఎలాంటి విధమైన ప్రతికార చర్యలు ఉండవని, కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమం కోరే పార్టీ అని ప్రజల ముందుకు సంక్షేమాన్ని తీసుకెళ్లడమే ద్యేయంగా ప్రభుత్వం పనిచేస్తు ఒదని తెలిపారు. ముఖ్యంగా ప్రజలు, అధికారులు అందరు చట్టానికి లోబడి పని చేయాలన్నారు. ప్రజలంతా ఏ సమస్య వచ్చినా స్వయంగా క్యాంపు కార్యాలయానికి రావాలని ప్రజా క్షేత్రంలో, ప్రజల సమస్యలు తప్పకుండా



తీరుస్తామని వివరించారు. ఆ తర్వాత ఏసిపి కిషోర్‌కుమార్‌తో పాటు వివిధ శాఖల అధికారులు, పోలీసులు, నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు తరళివచ్చి ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఎమ్మెల్యే రేవూరికి అపూర్వ స్వాగతం

**- అడుగడుగున బ్రహ్మరథం**

**- హారతులిచ్చి స్వాగతించిన మహిళలు**

**పరకాల, డిసెంబర్ 10, ప్రభాతవార్త**

పరకాల ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకరించిన అనంతరం తొలిసారిగా పరకాలకు వచ్చిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డికి ఆదివారం అపూర్వ స్వాగతం లభించింది. పరకాలలో అడుగుపెట్టిన దగ్గర నుంచి క్యాంపు కార్యాలయానికి చేరే వరకు అడుగడుగునా ప్రజలు, పార్టీ శ్రేణులు రేవూరికి బ్రహ్మరథం పట్టారు. ఆయనకు ఘన స్వాగతం పలుకుతూ మహిళలు హారతులు పట్టగా ఫ్లెక్సీలు, బ్యానర్లతో పట్టణంలో అనేక ప్రాంతాల ఎమ్మెల్యేను స్వాగతించాయి. అభిమానులు బాణసంచా కాల్చుతూ సందడి చేశారు. నాయకులు, కార్యకర్తలు జగమాలలో సత్కరించారు. ఆదివారం పట్టణంలోని ఎల్ఐసి కార్యాలయం నుండి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మండల అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, కట్కూరి దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో తమది ప్రజా ప్రభుత్వమని పేర్కొన్నారు. గత కేసిఆర్ సర్కారు అన్ని వర్గాలను పూర్తిగా నిర్లక్ష్యం చేయడంతో పాటు అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని మండిపడ్డారు. బస్టాండ్ సెంటర్ నుంచి ఎమ్మెల్యే కార్యాలయానికి చేరుకున్నారు.

**కార్యకర్తలకు అండగా ఉంటా..**

కార్యకర్తలకు ఏ కష్టమొచ్చినా అండగా ఉండి సేవలందిస్తానని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ఏర్పాటు చేసిన విజయోత్సవ ర్యాలీలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో తన గెలుపు కోసం కృషి చేసిన కార్యకర్తలకు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టి నాటి నుంచి రాష్ట్ర ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారన్నారు. ప్రభుత్వం



ప్రవేశపెట్టే ప్రతి పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు తనవంతు కృషి చేస్తానని హామి ఇచ్చారు. ఆరోగ్యశ్రీ పథకంలో రూ.పది లక్షలకు పెంపు ద్వారా 1672 వ్యాదులకు చికిత్సను అన్ని స్పెషాలిటీ, మల్టీ స్పెషాలిటీ దవాఖానల్లో ఉచిత వైద్యం అందుబాటులో ఉంటుందన్నారు. ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని మహిళలు వినియోగించుకోవాలని ఉంటుందన్నారు. ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని మహిళలు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తక్కళ్లపెల్లి స్వర్ణలత, ప్రజాప్రతినిదులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోరాటాల గడ్డ.. పరకాల జిల్లా చేయరా.?

నూతన ఎమ్మెల్యేకు జర్నలిస్టుల వినతి



**పరకాల, డిసెంబర్ 10, ప్రభాతవార్త**

పోరాటాల గడ్డగా పేరుగాంచిన పరకాలను జిల్లా చేయరా? అని ప్రశ్నిస్తూ పరకాల జర్నలిస్టులు నూతన ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పించారు. ఆధివారం పరకాలలో కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను కలిసిన జర్నలిస్టులు రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడి ప్రాణత్యాగాలు చేసిన గడ్డ పరకాల అని తెలిపారు. నిజాం కాలం నుండి పాత తాలూకా కేంద్రంగా ఉండి ఎంతో చరిత్ర కలిగిన పరకాలను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కోరారు. నిజాం నరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన పోరాటంలో పరకాల ప్రాంత ప్రజల పాత్ర చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోయిందని అన్నారు. సెప్టెంబర్ 2 1947న పరకాలలో జరిగిన జాతీయ వందన కార్యక్రమం ఊరేగింపులో పాలొన్న నాలుగువేల మంది దేశభక్తులపై నిజాం పోలీసులు జరిపిన కాల్పుల్లో 20మంది స్వాతంత్ర సమరయోధులు ప్రాణత్యాగం చేశారన్నారు. పరకాల, నడికూడ, శాయంపేట, ఆత్మకూరు, దామర మండలాలతో పాటు భూపాలపల్లి జిల్లాలోని రేగొండ గోరి కొత్తపల్లి, మొగుల్లపల్లి మండలాలతో కలిపి పరకాలను జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరకాలను జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు రేపాల నరసింహరాములు, బలేరావు, బాబ్జి, రావుల రాజు, చొల్లేటి సునేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి పథకానికి విశేష స్పందన



**ప్రభాతవార్త- బాలసముద్రం:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల పథకాల్లో ఒకటైన మహాలక్ష్మి పథకానికి విశేష స్పందన కనిపిస్తుంది. తెలంగాణ వ్యాప్తంగా ఏ బస్టాండ్ చూసినా మహిళలతో కిక్కిరిసిపోయింది. ఆర్డినరీ ఎక్స్‌ప్రెస్ సర్వీస్‌లో ఉచిత ప్రయాణం కావడంతో మహిళలతో బస్సులనీ కిక్కిరిసి పోయాయి. ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం గురించి ఏ మహిళను అడిగినా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం మాకు ఇచ్చిన వరంగా భావిస్తున్నాం. పేద తరగతుల వారం, ఎక్కడికి వెళ్లాలన్నా చార్జీలు పెట్టలేక అనేక ఇబ్బందులు పడేవాళ్లం. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం వలన మాకు కుటుంబ మహిళలకు కష్టాలు తీరాయి. చిన్న చిన్న ఉద్యోగాలు చేస్తున్న మేము ప్రతి రోజు ఇంటి దగ్గర నుండి ఆఫీసులకు బస్సుల్లో వెళ్లి బస్సులో రావడం వల్ల మాకు వచ్చే జీతంలో సగం చార్జీలకే సరిపోయేది. ఈ పథకం వలన మాకు కొంత ఆదాయం పెరిగింది. ఈ పథకం ప్రవేశపెట్టిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు అంటూ మహిళలు తెలియజేస్తున్నారు.

## బీసీలకు అన్ని రంగాల్లో అవకాశం కల్పించాలి

- తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాయిని భరత్

**ప్రభాతవార్త- బాలసముద్రం:**



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటులో బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలు కీలక పాత్ర పోషించారని బీసీలకు అన్ని రంగాల్లో అవకాశం కల్పించి వారి పురోగతికి సహకరించాలని తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర అద్యక్షుడు నాయిని భరత్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్న నాయకులందరికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల్లో తెలంగాణ బీసీ సంఘం తరుపున కాంగ్రెస్ పార్టీకి పూర్తి మద్దతు ప్రకటించామన్నారు. రాహుల్‌గాంధీ చెప్పిన విధంగా తెలంగాణలో బీసీ కుల గణన చేయాలి. రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా బీసీలకు అన్ని రంగాల్లో అవకాశం ఇవ్వాలన్నారు. కొందరు ఎమ్మెల్యేల పిఏల వల్లే సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఓడిపోయారన్నారు.

## నిరుద్యోగ భృతి అందించని కేసిఆర్!

**- 57 ఏళ్లకే పెన్షన్!**

**- రేవంత్ ఆదుకో!**

**పరకాల- ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే నిరుద్యోగ భృతి రూ. 3016 నందిస్తానని మోసం చేశారని, వృద్దాప్య పింఛన్ వయసును 60 ఏళ్ల నుంచి 57 ఏళ్లకు తగ్గించి దరఖాస్తులు చేసుకోమన్నాడు. దరఖాస్తు దారులు కులం ఆదాయం ఆన్‌లైన్ పేర రుసుమును వసూలు చేసి పరకాల ప్రాంతం జనమే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగ కుటుంబాలు నిర్వహిస్తూ తరిగి గుణపాఠం చెప్పారని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. కేసిఆర్ తన తొమ్మిదిన్నర ఏళ్ల పాలనకాలంలో నిరుద్యోగులను, 507 ఏళ్ల ప్రాయులకు న్యాయం చేయలేదని జనం తగిన ఫలితం ఇచ్చారని పలువురు చర్చించుకుంటున్నారు. ఎన్నికల సమయంలో మూడో యాత్రలో తొలుత ప్రియాంక గాంధీ ప్రకటించిన నిఉద్యోగ భృతి అలాగే 57 ఏళ్లు నిండిన వారికి వృద్దాప్య పింఛన్ అందించాల్సిన బాధ్యత ప్రస్తుత ప్రభుత్వం మీద ఉందని విశ్లేషకులు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఆ పథకాలను అమలు చేయని కేసిఆర్ ప్రభుత్వాన్ని జనం పడగొట్టారని విషయం ప్రస్తుత ప్రబుత్వం గుర్తించాల్సి ఉంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిరుద్యోగులను 57 ఏళ్ల వారిని ఆదుకోవాలని రాజకీయ విశ్లేషకులు హితువు చెబుతున్నారు.

## మృతురాలు కుటుంబానికి ఆర్థికసాయం



**బచ్చన్నపేట, డిసెంబరు 10 ప్రభాతవార్త :**

మండలంలోని కొన్నె గ్రామంలో మల్గా మల్లమ్మ ఆదివారం మృతిచెందగా ఆమె కుటుంబాన్ని గ్రామ బీఆర్ఎస్ నాయకుడు కోడూరి శివకుమార్ సందర్శించి పరామర్శించారు. అనంతరం అంత్యక్రియల నిమిత్తం రూ.5వేలు ఆర్థికసాయం అందచేశారు. కార్యక్రమంలో కుర్మసంఘం నాయకులు కర్రె నర్సమ్మ, సిద్దిరాములు, ఐలయ్య, బింగి భరత్, రాకేష్, విజయేందర్, మధు, కనకయ్య, బాలరాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి ఒడ్డున డంప్ యార్డ్‌తో నిండిపోయిన చెత్త

- ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు
- ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్



గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరి నడి బొడ్డున చెత్త గుట్టల్లాగా ఏర్పడి ప్రజల ప్రాణాలకు హానీ కలుగుతుందని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ నాయకులు మద్దెల దినేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండం నగర పాలక సంస్థలోని 50 డివిజన్లలో సుమారు 3 నుంచి 4లక్షల వరకు జనాభా ఉన్నప్పటికీ 93 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం కలిగిన నగర పాలక సంస్థలో రోజుకు 115 మెట్రిక్ టన్నుల చెత్త సేకరణ జరుగుతుందని అన్నారు. అయితే నగరంలోని చెత్తను గోదావరి నది ఒడ్డున తీసుకెళ్లి డంపింగ్ చేస్తున్నారని, దీని వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ, అనారోగ్యానికి గురవుతున్నారని ఆవేదన చెందుతూ కార్పొరేషన్ అధికారుల తీరుపై మద్దెల దినేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం, రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో ఖాళీ స్థలాని ్న చెత్త కోసం, డంపింగ్ యార్డ్ కోసం పరిశీలించి, నగర శివారులో ఏర్పాటు చేయాలని ఎఫ్ఎఫ్‌బిఎస్ నేత దినేష్ డిమాండ్ చేశారు.

# సింగరేణిలో ఎఐటియుసి హయాంలోనే హక్కులు సాధించాం

- చారిత్రాత్మక పోరాటాలు చేసి జాతీయ స్థాయిలో ప్రత్యేక ఒప్పందాలు చేసాం
- త్యాగధనులు నిర్మించిన చరిత్ర కలిగిన ఎర్ర జెండా యూనియన్
- గెలుపు కోసం సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చిన ఎఐటియుసి అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య






గోదావరిఖని, ప్రభాతవార్త.

సుదీర్ఘ చరిత్ర కలిగిన సింగరేణి కాలరీస్ సంస్థలో అనేక పోరాటాలు చేసి, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కార్మికులకు ప్రత్యేక హక్కులు సాధించిన చరిత్ర కలిగిన కార్మిక సంఘం ఎఐటియుసి అని ఆ సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. పారిశ్రామిక రంగంలో ఒక పరిశ్రమలో లాభాలు వస్తే అందులో కార్మికులకు వాటా ఇవ్వాలని ఒప్పందం చేసుకొని సింగరేణిలో చారిత్రాత్మక ఒప్పందం చేసింది ఎఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అని ఆయన తెల్చి చెప్పారు. సింగరేణిలో త్యాగధనులు నిర్మించిన సంఘం చరిత్ర కలిగిన యూనియన్ ఎఐటి యుసి గెలుపు కోసం సైనికుల్లా పని చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూని యన్ ఎఐటియుసి అధ్య క్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ పిలుపు నిచ్చారు. ఆదివారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో జరిగిన ఎఐటియుసి ఆర్జీ 1 జనరల్ బాడీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ సింగరేణిలో దీపావళి బోనస్, లాభాల్లో వాటా, పెన్షన్, రఘునాథ రెడ్డి అవార్డు ద్వారా ఎక్కువ క్యాటగిరి లాంటి విశిష్టమైన హక్కులు సాధించిన చరిత్ర సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసికి ఉందని వారు అన్నారు. సింగరేణిలో యాక్టింగ్ క్లర్కుల పర్మినెంట్, ఎస్‌డిఎల్ ఆపరేటర్లకు క్యాటగిరి పెంచి ఏరియర్స్ ఇప్పించిన ఘనత ఎఐటియుసిదేనని తెలటిపారు. సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు లేనప్పుడే లెక్క లేనన్ని హక్కులు సాధించడంతోపాటు కార్మిక శ్రేస్సు కోసం విరామమెరుకగ నిరంతరం పాటుపడిన యూనియన్ ఎఐటియుసి మాత్రమేనని వారు ఉద్ఘాటించారు. సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు వాయిదా వేయడానికి సహకరించిన సంఘాలు ఏ విధంగా ఓట్లడుగుతారని వారు విమర్శించారు. న్యాయస్థానం ద్వారా తీర్పు వెలువరించిన యూనియన్ ఎఐటియుసికే కార్మిక వర్గం చుక్క గుర్తుపైన అధిక సంఖ్యలో ఓట్లేసి గుర్తింపు సంఘంగా గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వంతో, యాజమాన్యంతో పోరాడే సంఘం ఎఐటియుసి గెలిస్తేనే కార్మికులకు మేలు జరుగుతుందని, అవినీతికి ఆస్కారం లేకుండా నీతిగా, నిజాయితీగా కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. ఎఐటియుసి ఆర్జీ 1 బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోశం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, నాయకులు గౌతం గోవర్ధన్, కె.కనకరాజు, కన్నం లక్ష్మీనారాయణ, రంగు శ్రీనివాస్, సంకె అశోక్, మాధన మహేష్, మద్దెల దినేష్, ఆయా గనులు, డిపార్ట్‌మెంట్లు, ఓసిపి 5లకు చెందిన కార్యదర్శులు, ఆఫీస్ బేరర్స్, కార్యకర్తలు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

## మంత్రి శ్రీధర్‌బాబును కలిసిన కాంగ్రెస్ నాయకులు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును శనివారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి, మంత్రిగా నియమితులైన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మంపల్లి వార్డు సభ్యులు గుడివెనక ప్రసాద్, నాయకులు జంబోజు రాఘవాచారి, జంబోజు నందు, దొమ్మటి రాజేందర్, ఎండి.అప్సర్ తదితరులున్నారు.

## మంత్రి శ్రీధర్‌బాబును కలిసిన ఖమ్మంపల్లి సర్పంచ్ దంపతులు

ముత్తారం, ప్రభాతవార్త.



రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును హైదరాబాద్‌లో ముత్తారం మండలం ఖమ్మంపల్లి సర్పంచ్ సముద్రాల రమేష్, ఆయన సతీమణి సింగల్ విండో డైరెక్టర్ సముద్రాల వాణి ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువా కప్పి, పూలబొకే అందజేసి సన్మానించి, మంత్రిగా నియమితులైన సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. మంథని నియోజక వర్గంలో 5 సార్లు కాంగ్రెస్ పార్టీ నుంచి వరుస విజయాలు సాధించి మరోసారి మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంథని నియోజక వర్గంలో భారీ మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలుపొందారని, రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని వారు ఆకాంక్షించారు. అలాగే ములుగు ఎమ్మెల్యే, మంత్రి దనసరి సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ కలిసి పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## స్టాండర్డ్ డైజేషన్ కమిటీ సభ్యులుగా యాదగిరి సత్తయ్య

గోదావరిఖని, ప్రభాతవార్త.



దేశ వ్యాప్తంగా బొగ్గు గని కార్మికుల సమస్యలపై చర్చించే అత్యంత ప్రాధాన్యత కలిగిన వేదికైనా స్టాండర్డ్ డైజేషన్ కమిటీ సభ్యులుగా సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్యను నామినేట్ చేసినట్లు స్టాండర్డ్‌డైజేషన్ కమిటీ ఆన్ సేఫ్టీ బోర్డు బిఎంఎస్ జాతీయ బొగ్గు పరిశ్రమల ఇన్‌ఛార్జి, సిఎంపిఎఫ్ ట్రస్టీ బోర్డు సభ్యులు కొత్తకాపు లక్ష్మారెడ్డి గోదావరిఖనిలోని సిఇఆర్ క్లబ్‌లో జరిగిన సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల నిర్వహణ సన్నాహక సమావేశంలో ప్రకటించారు. సింగరేణి చరిత్రలో స్టాండర్డ్‌డైజేషన్ కమిటీలో ఇప్పటి వరకు అవకాశం లేదని, సింగరేణి నుంచి యాదగిరి సత్తయ్య మాత్రమే ఉన్నారని, సింగరేణి కార్మికుల సమస్యలకు పరిష్కారం కోసం ఉపయోగించుకోవాలని కార్మిక ప్రతినిధులకు తెలియజేశారు. సింగరేణి నుంచి అత్యధిక ప్రాధాన్యత కల్పించి స్టాండర్డ్ డైజేషన్ కమిటీ సభ్యులుగా యాదగిరి సత్తయ్యను నియమించడం పట్ల సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ కేంద్ర కమిటీ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఛార్జీల్లేని ప్రయాణం... మహిళా సాధికారతకు సంకేతం

- వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వేములవాడ, ప్రభాతవార్త.



మహాలక్ష్మి పథకం పేరిట కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ కార్యక్రమాన్ని ఆదివారం స్థానిక బస్టాండ్‌లో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఉచిత బస్సు సౌకర్యం మహిళా సాధికారతకు ఒక సంకేతమని, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించి, వారికి సముచిత స్థానం కల్పించామని అన్నారు. గత పాలకులు పేద ప్రజల సంక్షేమాన్ని విస్మరించారని, మా ప్రభుత్వం పేదలను అక్కున చేర్చుకుంటుందని తెలిపారు. మా ప్రభుత్వ హయాంలో అభివృద్ధి, సంక్షేమాలను ఏక కాలంలో సమన్వయంతో ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు.

# ఎమ్మెల్యే విజ్జన్నకు ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



పెద్దపల్లి ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసి తొలిసారి పెద్దపల్లి నియోజక వర్గానికి వచ్చిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావుకు ఆదివారం మండలంలోని గర్రెపల్లి నుంచి భారీ బైక్ ర్యాలీతో కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. గర్రెపల్లి వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకుడు కల్లెపల్లి జానీ ఆధ్వర్యంలో క్రేన్ సాయంతో భారీ గజమాలతో సన్మానించారు. సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి విజయ రమణా రావు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు ఆధ్వర్యంలో సుల్తానాబాద్ మండల పార్టీ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి విజయ రమణా రావుకు పుష్పగుచ్ఛాలు అందించి, శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. దాదాపు 5వేల మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు విజయ రమణా రావుకు ఘన స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో జడ్పిటిసి మినుపాల స్వరూప రాణి ప్రకాష్ రావు, అంతటి అన్నయ్య గౌడ్, సాయిరి మహేందర్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు మమత రాధాకృష్ణ, సింగల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, ధన్నాయక్ దామోదర్ రావు, జనగామ ప్రశాంత్ రావు, వేగోలం అబ్బయ్య గౌడ్, కుమార్ కిషోర్, పన్నాల రాములు, చిలుక సతీష్, ఊట్ల వర ప్రసాద్, ముస్త్యాల రవీందర్, కల్లెపల్లి జానీ, అమిరిశెట్టి రాజలింగం, అమిరిశెట్టి తిరుపతి, మేడి శ్రీనివాస్, ఎండి.అమినోద్దీన్, ముబీన్, గరిగే శ్రీనివాస్, రౌత్ రవీందర్, మెంగేని శ్రీనివాస్, ఫహీం, రఫీక్, అబ్దుల్ రహీంతోపాటు వేల సంఖ్యలో కాంగ్రెస్ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వికలాంగులకు కాంగ్రెస్ ఆసరాగా ఉంటది

**- వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

వేములవాడ, ప్రభాతవార్త.



వికలాంగులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆసరాగా నిలిచి ఆదుకుంటుందని ఎమ్మెల్యే శ్రీనివాస్ అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నివాసంలో అయనను వికలాంగులు కలుసు కొని, శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో సన్మానిం చారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గడిచిన తొమ్మిదిన్నర సంవత్సరాలలో వికలాంగులు ఆర్థికంగా, సామాజికంగా అన్ని రంగాలలో తీవ్రమైన నష్టాన్ని ఎదుర్కొన్నారని, వికలాంగుల హక్కులకు భంగం కలిగిందని ఆవేదన చెందారు. వికలాంగుల సమస్యల పట్ల కనీస అవగాహన లేని పరిపాలన చేయడం వల్ల వికలాంగుల సమాజం పూర్తిగా నిర్వీర్యం అయిపోయిందని అన్నారు. కాంగ్రెస్ పాలనలో వికలాంగుల సంక్షేమానికి పెద్దపీట వేసిందని, కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో పథకాలు భాగంగా వికలాంగులకు నెలకు 6వేల పెన్షన్ ఇవ్వనున్నామని చెప్పారు. అంతేగాకుండా ఉచిత ప్రయాణం, బ్యాక్ లాగ్ ఉద్యోగాల భర్తీ, వికలాంగుల హక్కుల చట్టం అమలు చేస్తామని హామీ ఇచ్చారు.

# దేవాలయంలో మొక్కులు చెల్లించుకున్న ఎమ్మెల్యే

రామడుగు ప్రభాతవార్త:



శాసనసభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేసిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మండలంలోని వేదిర శివారులోని శ్రీ బొంతలూరి హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి 116 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఈకార్యక్రమంలో దేశరాజ్‌పల్లి సర్పంచ్ కొల రమేష్, జిల్లా మహిళా కాంగ్రెస్ అద్యక్షురాలు గోపాల్‌రావుపేట సర్పంచ్ కర్ర సత్యప్రసన్న వెంకటరాంరెడ్డి, నాయకులు వీర్ల నర్సింగరావు, పంజాల శ్రీనివాస్, మాద్గుల రత్నాకర్ రెడ్డి, కంకణాల శ్రీనివాస్, ఎండి రసూల్, కాడె శంకర్, దొబ్బల ఎల్లేష్ కుమార్, పొన్నం కనుకయ్య, పూదరి సంపత్, అమిరిశెట్టి సుధాకర్,తాటికొండ రాంప్రసాద్, బండారి మధు, ఎద్మ మనోహర్ రెడ్డి, ఎద్మ రాంరెడ్డి, ఎడవెల్లి రవీందర్ రెడ్డి, యెగుర్ల కనుకయ్య, వెల్మల కొమురయ్య, ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఐదు లక్షల ఎల్‌ఒసి అందజేత

రామడుగు ప్రభాతవార్త:



మండలంలోని గోపాల్‌రావుపేట గ్రామానికి చెందిన కొలిపాక ప్రవళిక అనారోగ్యంతో బాదపడుతున్న విషయాన్ని తెలుసుకున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం బాధిత కుటుంబ సభ్యులకు ఐదు లక్షల విలువైన ఎల్‌ఒసిని ఆదివారం తన కార్యాలయంలో అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ప్రవళిక గత కొంతకాలంగా అనారోగ్యంతో బాదపడుతుండగా ఇటీవల హైద్రాబాద్ ఆసుపత్రిలో పరీక్షలు నిర్వహించిన వైద్యులు చికిత్స నిమిత్తం ఐదు లక్షల రూపాయల ఖర్చు అవుతుందని తెలిపారు. దీంతో బాధిత కుటుంబ సభ్యులు ఖర్చులు భరించే స్తోమత లేకపోవడంతో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను ఆశ్రయించగా స్పందించిన ఎమ్మెల్యే చికిత్స నిమిత్తం ఐదులక్షల రూపాయల ఎల్‌ఒసిని మంజూరి చేయించి పత్రాలను కుటుంబ సభ్యులకు అందజేశారు. ఎల్‌ఒసితో తమను ఆదుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలుతెలిపారు.

# ఉపన్యాస పోటీల విజేతలకు బహుమతుల ప్రధానం

చొప్పదండి ప్రభాతవార్త:

హమ్ స్వచ్ఛంద సంస్థ కరీంనగర్ వారి ఆద్వర్యంలో మండల పరిధిలోని రుక్మాపూర్ కేజీబివి లో ఉంటున్న విద్యార్థులకు అంతర్జాతీయ అవినీతి దినోత్సవం సందర్భంగా అవినీతి నిర్మూలనలో విద్యార్థుల పాత్ర అనేఅంశంపై వ్యాసరచన పోటీలు ఉపన్యాస పోటీలు నిర్వహించడం జరిగిందని సంస్థ వ్యవస్థాపకులు దనపురి సాగర్‌తెలిపారు. ఈసందర్భంగా ధనపురి సాగర్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుండే ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని అవినీతి ఏ రూపంలో ఉన్న దాని ప్రతి ఘటించాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు నాయకులు తమ కర్తవ్యాన్ని నిజాయితీగా నిర్వర్తించాలని అప్పుడే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని చట్టాలపై అవగాహన పెంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. తమ సంస్థ సభ్యుడు జి శ్రీకాంత్ జన్మదినం సందర్భంగా విద్యార్థులకు పండ్లు పంపిణి చేశారు.సంస్థ వ్యవస్థపకులు ధనపురి సాగర్, సంస్థ సభ్యులు జి. శ్రీకాంత్, మనీష్, రాజు, ఎస్.ఒ. బార్గవి, విద్యార్థులు పాల్గొన్నారు.



# చొప్పదండి వార్త



# అయ్యప్ప ఆలయ చైర్మన్‌గా వెంకటేష్‌గౌడ్

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి శ్రీ వెంకటేశ్వర మణికంఠ ఆలయం నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈమేరకు ఆదివారం ఆలయ ఆవరణలో నిర్వహించిన సమావేశంలో ఆలయ అద్యక్షుడిగా బొడిగె వెంకటేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా చేపూరి సత్యం, గౌరవ అద్యక్షులుగా గొల్లపల్లి శ్రావణ్, వెంసాని రవీందర్ యాదవ్, కోశాధికారిగా దండె సత్యనాంద్, ఉపాధ్యాక్షులుగా బొడిగె వెంకన్న, ఎలిగేటి రాములు, ఎన్నం మునిందర్, మునిగాల సుధాకర్,పోతురాజు, కార్యదర్శులుగా ఉసుకే శేషు, పిట్టల సత్యం, వెల్మ విజేందర్ రెడ్డి, బత్తిని ప్రశాంత్, ప్రచార కార్యదర్శిగా సామల వేణు, కార్యవర్గ సభ్యులుగా మామిడాల నిరంజన్,గుర్రం సమర్‌రెడ్డి, మావురం శ్రీనివాస్, చల్ల శివ, అనుమండ్ల రాజశేఖర్, పూసాల సతీష్, బండారి వీరమల్లు, యామరమేష్, మరిమడ్ల రాజిరెడ్డి, ముఖ్య సలహాదారులుగా కత్తి రమేష్, నలుమాచు రామకృష్ణ, నోముల గోపాల్‌రెడ్డి, సింహచలం హరికృష్ణ, పోరండ్ల భాస్కర్, పూసాల భూమేష్,కట్ట సత్యంలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# సాయిబాబా ఆలయ చైర్మన్‌గా గుర్రం హన్మంతరెడ్డి

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణంలోని సాయిబాబా ఆలయ ట్రస్టు సభ్యుల సమావేశం ఆలయ చైర్మెన్ గుర్రం హన్మంతరెడ్డి అద్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కార్యవర్గ కమిటిని ట్రస్టు సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటిని ఆలయ చైర్మెన్ ప్రకటించారు. అద్యక్షులుగా గుర్రం హన్మంతరెడ్డి, ఉపాధ్యాక్షులుగా ఎలిగేటి సుధాకర్, వడ్నాల శ్రీనివాస్, కటకం మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శి డోలి రాజయ్య, సంయుక్తకార్యదర్శి మామిడాల వెంకటాద్రి, కొల్లూరి ఆనందం, దూస రాము, కోశాధికారిగా దండె లింగన్న, కార్యవర్గ సభ్యులుగా సింగిరెడ్డి సుధాకర్ రెడ్డి, దూస లక్ష్మినర్సయ్య, గుర్రం చంద్రారెడ్డి, తాటిపెల్లి అంజయ్య, కొత్తపల్లి లక్ష్మణ్‌బాబు, పిట్టలలచ్చయ్య లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు ఇప్పనపల్లి సాంబయ్య, గుర్రం ఇంద్రసేనారెడ్డి, గుర్రం మల్లారెడ్డి, ఆరెల్లి శేఖర్, నలుమాచు రామకృష్ణ, కటుకం భూమయ్య, సామల రాజన్న, దండె రాజయ్య, చీకట్ల లచ్చయ్య, ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులందరికి ఉచిత బస్‌పాస్ అందించాలి - పివైఎల్

*గరిడేపల్లి, డిసెంబర్ 10 ప్రభాతవార్త*



విద్యార్థులందరికి ప్రభుత్వం ఉచిత బస్‌పాస్‌లు ఇవ్వాలని ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) జిల్లా ప్రధాన కార్యదర్శి డి.రవి కోరారు. ఎలాంటి లింగభేదం లేకుండా విద్యార్థులందరికి ఉచిత బస్‌పాస్ అందించాలంటు ఆదివారం వెలిదండలో పివైఎల్,పిడిఎస్‌యు ఆధ్వర్యంలో బైక్ ర్యాలి నిర్వహించారు. ముందుగా మాజి సర్పంచు మాశెట్టి అంజయ్య ర్యాలిని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతు బిఆర్ఎస్ ప్రభుత్వం ఆహంకారం, నియంతృత్వం తారాస్థాయికి చేరడం, విద్యార్థి, నిరుద్యోగుల,ప్రజాసమస్యలను విస్మరించడంతో రాష్ట్రంలో అధికారం కోల్పోయిందన్నారు. నిరుద్యోగులను, విద్యార్థులను విస్మరిస్తే ఎవరికైనా ఇదే గతి పడుతుందన్నారు.అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి స్వాగతం పలికారు. ఎన్నికల ముందు నిరుద్యోగులకు, విద్యార్థులకు ఇచ్చిన హామీలన్నింటిని చిత్తశుద్ధితో అమలుచేసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలన్నారు. బిఆర్ఎస్ పాలనలో విద్యార్థులకు బస్‌పాస్ చార్జీలు విపరీతంగా పెంచడంతో తగ్గించాలని వివిధ సందర్భంలో ఉద్యమాలు నిర్వహించిన విషయాన్ని గుర్తుచేశారు.నూతన ప్రభుత్వంలో లింగభేదం లేకుండ విద్యార్థులందరికి ఉచిత బస్‌పాస్ అందించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉన్న అన్ని ఖాళి పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. కార్య క్రమంలో పివైఎల్ జిల్లా సహాయ కార్యదర్శి కామళ్ల సుందరయ్య,జిల్లా నాయకులు కారింగుల నాగరాజు, పిడిఎస్‌యు జిల్లా నాయకులు కామళ్ల బాలు, ఉదయ్,నరేష్, యశ్వంత్, చరణ్, అచ్చుత్, నరసింహారావు, శ్రీను, సురేష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# బుధవనం శిల్పాలు ఆకట్టుకున్నాయి

**అమెరికా బౌద్ధ పరిశోధకులు భాస్కర్, శ్రీనగేష్**

**బుద్ధవనం ప్రత్యేకతలను వివరించిన శివనాగిరెడ్డి**

*నాగార్జునసాగర్, డిసెంబర్ 10, ప్రభాతవార్త:*



బుద్ధవనంలో శిల్పాలు తమను ఎంతగానో ఆకట్టుకున్నాయని అమెరికా దేశంలో ఉంటున్న బౌద్ధ పరిశోధకులు భాస్కర్, తలాటం శ్రీనగేష్‌లు చెప్పారు. పత్రికలు ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా బుద్ధవనం గురించి తెలుసుకున్న వీరిరువురు ఆదివారం నాడు బుద్ధవనాన్ని సందర్శించారు. బుద్ధవనం బుద్దిస్ట్ ఎక్స్‌పర్ట్ కన్సల్టెంట్ డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి బుద్ధవనం బౌద్ధ వారసత్వ థీమ్ పార్కులోని బుద్ధ చరిత్రవనం, జాతకవనం, స్థూపంవనం, శ్రీలంక బుద్దుని శిల్పం, మహాస్తూపంలోని ఆచార్య నాగార్జున శిల్పం, బుద్దుని ధాతుపెటికలను, మహాస్థూపం చుట్టూ అలంకరించిన బౌద్ధ శిల్పాల గురించి వారికి వివరించారు. నాగార్జునకొండ పర్యాటకులకు, బుద్ధవనం ప్రత్యేక ఆకర్షణ అని దేశా, విదేశా బౌద్ధ పర్యాటకులను అధిక సంఖ్యలో రప్పించే పర్యాటక స్థావరమని, మహాయాన బౌద్ధ పరిశోధకుడు భాస్కర్, జెన్ బౌద్ధ పరిశోధకులు శ్రీనగేష్ చెప్పారు. దేశంలోనే విలక్షణంగా తీర్చిదిద్దిన బుద్ధవనం రాగల రోజుల్లో అంతర్జాతీయ బౌద్ధ పర్యాటక కేంద్రం అవుతుందని వారన్నారు. బుద్ధవనంలో మహాస్థూపం కప్పుపై ఆకాశాన్ని సృష్టించిన ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్యను వారు అభినందించారని ఆయన చెప్పారు.

# తెలంగాణ ఉద్యమకారులను ఆదరించాలి

*చిట్యాల,డిసెంబర్ 10,ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర నూతన ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను ఆదరించాలని మలిదశ ఉద్యమకారులు కోరారు. ఆదివారం స్థానిక పాల శీతలికరణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాటం వెంకటేశం మాట్లాడుతూ గత ప్రభుత్వం ఉద్యమకారులను పట్టించుకోలేదని ప్రస్తుత ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించి వారికి సరైన ప్రాధాన్యం ఇచ్చిన కోరారు. ఉద్యమ దశలో కోర్టు కేసులు, లాటి దెబ్బలకు ఎంతో నష్టపోయామని తెలిపారు. ఉద్యమకారులకు ఇంటి స్థలాలు కేటాయించాలని కోరారు. ప్రభుత్వం ఏర్పరిచిన రెండు రోజులలోని రెండు హామీలను అమలుపరచడం హర్షనీయమని అన్నారు.నియోజకవర్గంలోని ఉద్యమ కారులను ప్రభుత్వం పట్టించుకోకున్నా ప్రస్తుతం ఎమ్మెల్యే వేముల వీరేశం అక్కున చేర్చుకొని వారికి కొండంత అండగా నిలబడ్డారని గుర్తు చేశారు. ఈ సమావేశంలో కోనేటి యాదగిరి,జక్కల మల్లేషం, కొండకింది వెంకట్‌రెడ్డి, గోలి మహేష్, కురాకుల సురేష్, ఆరూరిపాండు,చిరగోని గణేష్, మంకాల శ్రీను, సాగర్లనరేష్, మెట్టు అశోక్, నరసింహ, మామిడి స్వామి, ఆవుల సత్య నారాయణ, మేకల రాజేష్, లోడే లింగస్వామి, అసద్ అలీ, గోపగాని వెంకటేశ్,నరసింహ, అచ్చుని వెంకటేష్, కోటం సత్తయ్య, ఉన్నారు.

# వికలాంగులకు ఉచిత సౌకర్యం కల్పించండి

**- గ్రామపంచాయతీలలో వికలాంగుల కోటా తేల్చండి - గిద్దె రాజేష్**

*గరిడేపల్లి, డిసెంబర్ 10 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగబోయే గ్రామపంచాయతీ ఎన్నికల్లో వికలాంగుల కోటా తేల్చేందుకు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ చూపాలని వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ కోరారు. సంఘం జిల్లా అధ్యక్షులు కుర్ర గోపియాదవ్ ఆధ్వర్యంలో జిల్లా యువజన విభాగం అధ ్యక్షులు గుర్రం నరేష్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన అంతర్జాతీయ వికలాంగుల దినోత్స వం వేడుకల్లో ఆయన పాల్గొని మాటా ్లడారు. పంచాయి ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించాలని, ఎన్నికల్లో హామి ఇచ్చిన మేరకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలని కోరారు. అన్ని జిల్లాలో ఖాళిగా ఉన్న బ్యాక్‌లాగ్ పోస్టులను గుర్తించి భర్తీ చేయాలని, వికలాంగులకు అట్రాసిటి చట్టాన్ని సమర్ధవంతంగా అమలుచేసేందుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్యబాబు,జిల్లా అధ్యక్షులు కుర్రగోపియాదవ్, నరేష్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి ఆలయంలో కోటి దీపోత్సవం

*చౌటుప్పల్, డిసెంబర్, 10 ప్రభాతవార్త*

చౌటుప్పల్‌లోని శ్రీశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి ఆలయంలో కార్తీక మాసంను పురస్కరించుకుని గాంధీ గ్లోబల్ ట్రస్టు ఆధ్వర్యంలో కోటి దీపోత్స వ వేడుకలను ఆదివారం కన్నుల పండుగగా నిర్వహించారు. ఆలయంలో పత్యేక పూజలు నిర్వహించారు. వేడుకల్లో వెన్‌రెడ్డి సంధ్య, ఉజ్జిని మంజుల, బొబ్బిళ్ల సంధ్యలతో పాటు పెద్ద సంఖ్యలో గాంధీ గ్లోబల్ ట్రస్టు ప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్‌ను కలిసి జైవీర్, నియోజకవర్గ నాయకులు

*హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 10:*



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి, నియోజకవర్గ నాయకులు అదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలను తెలియజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట్ రాహుల్‌రెడ్డి, మేరెడ్డి కేశవరెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు మేరెడ్డి కృష్ణవివేక్‌రెడ్డి, మేరెడ్డి అర్జున్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొండల్‌ను పరామర్శించిన బుసిరెడ్డి పౌండేషన్ చైర్మన్

*హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 10:*



అనుముల మండలం పంగవానికుంట గ్రామానికి చెందిన సురభి జానయ్య అల్లుడు నిడమనూరు గ్రామానికి చెందిన నేలపట్ల కొండలు ఇటీవల బైక్‌పై వెళ్తుతూ కొత్తపల్లి సమీపంలో రోడ్డు ప్రమాదానికి గురై నిమ్స్ అస్పత్రిలో చిక్సి త్స పొందుతున్నాడని వంగాల భాస్కర్‌రెడ్డి ద్వారా విషయం తెలుసుకున్న బుసిరెడ్డి పౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అదివారం పరామర్శించారు. ఈసందర్భంగా అరోగ్య విషయాలను అడిగి తెలుసుకొని కుటుంబ సభ్యులకు అర్థిక సహాయాన్ని అందజేశారు. అయన వెంట తిరుమలగిరి సాగర్ మండల వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్‌రెడ్డి, మాజీ కోఅపరేటివ్ నాగెండ్ల కృష్ణారెడ్డి, తేరా అఖల్‌రెడ్డి, పోగుల నాగార్జునరెడ్డి, సురభి సతీష్, అబ్దుల్ కరీం, తదితరులు పాల్గొన్నారు.

# రాచకొండలో లక్ష్మీనర్సింహాస్వామి కల్యాణ మహోత్సవం

*సంస్థాన్‌నారాయణపురం డిసెంబర్, 10 ప్రభాతవార్త*



రాచకొండలోని శ్రీ లక్ష్మీనరసి ంహాస్వామి నాలుగో వార్షికోత్స వాల సందర్భంగా ఆదివారం స్వామి వారి కల్యాణోత్స వాలను కన్నుల పండుగగా నిర్వహించారు. స్వామి వారికి అభిషేఉక అలంకరణ తదితర ధారి ్మక కార్యక్రమాలను కన్నుల పండుగగా నిర్వహించారు. అనంతరం అర్చకుల సమక్షంలో కల్యాణ కడు కమనీయంగా నిర్వహించారు. అనంతరం కొయ్యలగూడెం భక్త భృందంచే భజన కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం పద్మశ్రీ గజం గోవర్ధన్ దంపతులు అన్నదానం నిర్వహించారు. వేడుకల్లో ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి, రాజప్ప సమితి సభ్యులు కృష్ణకుమార్, సూరపల్లి వెంకటేశం, కడారి అంజిరెడ్డి, నిమ్మల నాగేష్, వైద్యుల శ్రీదేవి, రాసాల శ్రీకాంత్, రమాదేవి, సలాం, విడమ్, సాయి, కిషోర్, మోఖ్యా నాయక్, జరుకుల భాస్కర్, లక్ష్మణ్, సాదు వెంకన్న, సురక్షితం, లక్ష్మణ్ తదితరులున్నారు.

## తొలగించిన 26 కులాలను తక్షణమే బిసి జాబితాలో చేర్చాలి

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**
జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగిన బిసి సంక్షేమ సంఘం సమావేశంలో జగిత్యాల జిల్లా బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గతంలో ఇచ్చిన హామీ మేరకు గత ప్రభుత్వం తొలగించిన 26 కులాలను తిరిగి బిసి జాబితాలో చేర్చాలని విజ్ఞప్తి చేశారు.తొలగించిన 26 బిసికులాల పోరాట సమితి కోరిక మేరకు రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు అయిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి మద్దతు తెలియజేస్తూ 26 బిసి కులాలను తిరిగి చేరుస్తామని కాంగ్రెస్ తమ ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిందని గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీ బిసిలకు ఇచ్చిన వాగ్దానాలను త్వరితగతిన అమలుచేయాలని, ముఖ్యంగా పంచాయతి రాజ్ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచాలన్నారు.ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ,రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి చింతల గంగాధర్,అలిశెట్టి ఈశ్వరయ్య,బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కొక్కు గంగాధర్,బిసి సంక్షేమ సంఘం జగిత్యాల నియోజకవర్గ అధ్యక్షులు తిరుపురం రాంచందర్,బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## పద్మనాయక వెలమ సంక్షేమ మండలి సర్వసభ్య సమావేశం



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**
జగిత్యాల పద్మనాయక కళ్యాణ మండపంలో వెలమ సంక్షేమ మండలి సర్వ సభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేను సన్మానించిన సంఘం సభ్యులు.ఈ కార్యక్రమంలో పద్మనాయక వెలమ సంక్షేమ మండలి కార్యవర్గ సభ్యులు,కుల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మేరు సేవా సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

### హాజరైన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**
జగిత్యాల జిల్లా మేరు సేవా సంఘం నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం మహోత్సవానికి హాజరై నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపి అభినందించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.ఈ సందర్భంగా మేరుసేవా సంఘం సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యేగా రెండవసారి ప్రమాణస్వీకారం చేసిన ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు.

## మంత్రి కోమటిరెడ్డి, కుంభంలను సన్మానించిన పోత్నక్ ప్రమోద్ కుమార్

**భువనగిరి ప్రభాతవార్త:**
హైదరాబాద్ సచివాలయంలో రోడ్డు భవనాలు అండ్ సినిమా ఆటోగ్రాఫీ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిలను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్లు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇక తెలంగాణ ప్రజలు ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది కాబట్టి కోమటిరెడ్డి ఆధ్వర్యంలో రోడ్లు భవనాలు తెలంగాణ రాష్ట్రంలో మెరుగుపరిచి తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని అన్నారు.

అదేవిధంగా కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి నియోజకవర్గం అభివృద్ధి సాధిస్తుందని ప్రమోద్ కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## పొన్నం ప్రభాకర్ నియామకం పట్ల గీతా కార్మిక సంఘం నాయకుల హర్షం




**మల్యాల,ప్రభాతవార్త :**
రాష్ట్రమంత్రి వర్గంలో గౌడ కులానికి చెందిన హుస్నాబాద్ నుండి ఎన్నికై మంత్రి పదవి పొందిన పొన్నం ప్రభాకర్‌గౌడ్ నియామకం పట్ల మల్యాల మండలం గీతా కార్మిక సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు.పొన్నం ప్రభాకర్ గీతా కార్మికుల అభివృద్ధికోసం పాటుపడాలని ఆయన మంత్రి పదవి పొందడం పట్ల యావత్ గీతా కార్మికుల కుటుంబాలు హర్షించదగ్గ విషయమని మల్యాల గీత కార్మికుల సంఘం అధ్యక్షులు యాగండ్ల సుమన్‌గౌడ్,ప్రధాన కార్యదర్శి కాలికంటి రాజశేఖర్‌గౌడ్,ఉపాధ్యాక్షులు పొన్నం పరుశురాంగౌడ్,కోశాధికారి కర్జుజా శ్రీనివాస్‌గౌడ్,పొన్నం నాగమల్లుగౌడ్,తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## బుడగ జంగాల కాలనీ సమస్యలు పరిష్కరిస్తా



**వేములవాడ, ప్రభాతవార్త.**
వేములవాడ పట్టణంలోని బుడగ జంగాల కాలనీ సమస్యలన్నింటిని పరిష్కరించే బాధ్యత నాది అని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత మొదటి సారిగా బుడగ జంగాల కాలనీలో ఆయన పర్యటించారు. కాలనీవాసులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రజాకారుల పాలన నుంచి తెలంగాణకు విముక్తి కలిగిందని తెలిపారు. పది సంవత్సరాల నుంచి ఒక రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి త్వరలోనే రేషన్ కార్డులు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, నాయకులు తూం మధు, వెంకటస్వామి తదితరులున్నారు.

## పరిసరాల పరిశుభ్రతపై కళాజాత ప్రదర్శన

**అడ్డగూడూరు, డిసెంబర్ 10, ప్రభాతవార్త :**
పరిసరాల పరిశుభ్రతలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్, డీపీఆర్వో ఆదేశాల మేరకు మండల కేంద్రంలో ఆదివారం తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ప్రజలకు అవగాహన కల్పించారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, తడి చెత్త, పొడి చెత్త నిర్వహణ పలు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తూ ఆటపాటలతో కళాజాతాలు ప్రదర్శించారు.

ఈ కార్యక్రమంలో సారధి కళాకారులు మా పల్లె శంకర్, రాచకొండ రంగన్న, బోనాల నరేందర్, గుండెల లింగస్వామి, మైసల సురేష్, భూపతి సిద్దులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ధర్మపురి నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటా

### ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్




**ధర్మపురి,ప్రభాతవార్త :**
తనను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించిన ధర్మపురి నియోజకవర్గ ప్రజల ఋణం తీర్చుకుంటానని ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు.ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేసిన అనంతరం మొదటిసారిగా లక్ష్మణ్‌కుమార్ ధర్మపురికి రావడంతో కాంగ్రెస్ శ్రేణులు లక్ష్మణ్‌కుమార్‌కు స్వాగతం పలికారు.అంతకుముందు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించి లక్ష్మణ్‌కుమార్ రాగానే ఆయనకు అంబేద్కర్ విగ్రహం వద్ద ఘన స్వాగతం పలికారు.అనంతరం లక్ష్మణ్‌కుమార్ పలు వీధుల్లో ర్యాలీ నిర్వహించి ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ఏర్పాటు చేసిన అభినందన సభలో పలువురు లక్ష్మణ్‌కుమార్‌ను సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆది శ్రీనివాస్ గెలుపుతో మేడారం సమ్మక్కకు మొక్కులు

**చందుర్తి, ప్రభాతవార్త.**
వేములవాడ ఎమ్మెల్యేగా ఆది శ్రీనివాస్ గెలుపొందడంతో చందుర్తి మండల కాంగ్రెస్ నాయకులు మేడారం శ్రీ సమ్మక్క సారక్కకు మొక్కులు చెల్లించుకున్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతపంటి రామస్వామి ఆధ్వర్యంలో కార్యకర్తలు ఆదివారం సమ్మక్కకు మొక్కులు చెల్లించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతోపాటు వేములవాడ ఎమ్మెల్యేగా ఆది శ్రీనివాస్ గెలిస్తే సమ్మక్క సారలమ్మలకు బంగారంతోపాటు మేక పోతుతో మొక్కులు చెల్లిస్తామని వేడుకొనగా, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పులి సత్యం, నక్క గంగాధర్, ఇల్లంతకుంట గణేష్, ఇల్లంతకుంట దేవేందర్, మండలోజు బ్రహ్మానంద చారి, గొట్టె ప్రభాకర్, దారం రామచంద్రం, దొబ్బల శంకర్ తదితరులున్నారు.



## నేడు మంథనిలో గోదావరి హారతిని విజయవంతం చేయండి



**మంథని – ప్రభాతవార్త:**
కార్తీక సోమవారాన్ని పురస్కరించుకుని ఈనెల 11న మంథని గోదావరి నదిలో నిర్వహించే గోడావరి హారతి కార్యక్రమాన్ని భక్తులు అందరు కలసి విజయవంతం చేయాలని గోదావరిహారతి రాష్ట్ర కోకన్వీనర్ క్యాతం వెంకటరమణ కోరారు. ఆదివారం మంథని పట్టణంలోని శ్రీలక్ష్మినారాయస్వామి దేవాలయం ఆవరణలో గోదావరిహారతి కి సంబంధించిన కరపత్రాన్ని అవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరినది పవిత్రతను ప్రాశస్త్యాన్ని భావితరాలకు చాటిచెప్పటానికి గోదావరిహారతి కార్య క్రమాన్ని నిర్వహించటం జరుగుతుందన్నారు. మానవకోటి మనుగడకు ఆధారమైన జలవనరులను పూజించటం హైందవ సనాతన దర్మంలో బాగమన్నారు. మంథనిలో గత 12 సంవత్సరాల నుండి చేపట్టుతున్న గోదావరి హారతికి భక్తుల స్పందన ఉంటుదని అదేవిధంగా సోమవారం నిర్వహించే గోదావరి హారతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్తు అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్, గోదావరి హారతి ఉత్సవ కమిటీ మండల కన్వీనర్ బోయిని నారాయణ, కోకన్వీనర్ నారమళ్ల కృష్ణ, సభ్యుల గర్రెపల్లి వెంకన్న, భోగోజు శ్రీనివాస్, నాంపల్లి రమేష్, చిదురాల మదూకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మంథని వార్త

## రెండవ రోజు లోక కళ్యాణం కోసం మంథనిలో దత్త హోమం



**మంథని – ప్రబాతవార్త:**
లోక కళ్యాణ కోసం 7వ కోటిలోని భాగంగా మంథని శ్రీదత్తాత్రేయస్వామి దేవాలయంలో ఆదివారం రెండ రోజు దత్తహోమాన్ని వేదపండితుల సమక్షంలో నిర్వహించారు. అవదూతదత్త పీఠాధిపతి గణపతి సచ్చిదానంద స్వామిజీ ఉత్తరాధికారి ద త్త విజయానంద తీర్థ స్వామిజీ దివ్య ఆశీస్సులతో నవకోటి దత్తహోమంలో భాగంగా లోక కళ్యాణార్థం 7వ కోటి దత్తహోమాన్ని నిర్వహించారు. మంథని దత్తత్రేయస్వామి దేవాలయ శతాబ్దిని పురస్కరించుకుని ఇక్కడ రెండురోజుల పాటు దత్తహోమం నిర్వహిస్తారని నిర్వాహకులు అవధానుల సీతారామశర్మ తెలిపారు. ఈ హోమ దర్శనం, మంత్రశ్రవణం శుభప్రదమని దీనిని భక్తులు దర్శించుకుని భగవంతుని కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈహోమ కార్యక్రమంలో అవదాను శ్రీకాంత్‌శర్మ దత్తగుడి పూజారి కొల్లారపు వెంకటరాజం, మహావాది ఆనంద్, చెన్నూరి ఆదిత్య, జక్కుల చంద్రశేఖర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.


## జగిత్యాల నాకు జానపద గాయకునిగా జన్మనిచ్చింది

### ప్రముణ సినీ జానపద గాయకుడు ప్రణయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :**
జగిత్యాలకు నేను జీవితాంతం రుణపడి ఉంటాను, నాకు జానపద గాయకునిగా జన్మనిస్తే, పట్నం గాయకునిగా ప్రపంచానికి పరిచయం చేసిందన్నాడు ప్రముఖ సిని జానపద గాయకుడు, రచయిత ప్రణయ్‌కుమార్ ఆదివారం జగిత్యాలకు విచ్చేసిన సందర్బంగా కళాశ్రీ ఆర్ట్ థియేటర్స్ అధినేత గుండేటి రాజు, ప్రణయ్‌కుమార్ శిష్యులు జానపద గాయకులు బానుక మహేష్, ఆరె శంకర్ రావుజీ ఘనంగా శాలువా, పుష్పగుచ్ఛంతో సన్మానించారు. ఈ సందర్భంగా ప్రణయ్ కుమార్ మాట్లాడుతూ ఇంత కురుంటేయ్యమ్మ పాటతో సీని పరిశ్రమలో అడుగుపెట్టి దాదాపు 10 చిత్రాలకు పాపులర్ సాంగ్స్ పాడి బిజిగా ఉన్నానని, పలు దేశాల్లో అక్కడి ప్రజలకు జానపద పాటను పరిచయం చేయడం అదృష్టంగా భావిస్తున్నాని ఇదంతా జగిత్యాల నాకు ఇచ్చిన అవకాశం అని, జగిత్యాల కళలకు కళాకారులకు పుట్టినిల్లు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు సిరిసిల్ల వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.



## బండి సంజయ్‌ను కలిసిన బీజేపీ అధ్యక్షుడు




**మానకొండూర్, ప్రభాతవార్త :**
కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌కుమార్‌ను ఆదివారం కరీంనగర్‌లో ఆయన నివాసంలో మానకొండూర్ బీజేపీ మండల అధ్యక్షుడు రాపాక ప్రవీణ్, ఇల్లంతకుంట మండల పార్టీ అధ్యక్షుడు సముద్రాల సంతోస్ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజలు మెచ్చే పాలన అందిస్తాం

### కాంగ్రెస్ ఆరుగ్యారంటీలు అమలు పక్కా..మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

**మానకొండూర్, ప్రభాతవార్త :**
రాష్ట్ర ప్రజలు మెచ్చుకునేలా కాంగ్రెస్ ప్రభుత్వ పాలనను అందిస్తామని, ప్రజల నమ్మకాన్ని ఒమ్ముచేయమని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శాసనసభ ఎన్నికల్లో మనాకొండూర్ ఎమ్మెల్యేగా ఘనవిజయం సాధించి ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేసిన మొదటిసారి ఆదివారం మానకొండూర్‌కు విచ్చేసిన ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణకు మండల అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ఘనస్వాగతం పలికారు. ఎంపీపీ ముద్దసాని సులోచనశ్రీనివాస్‌రెడ్డి భారీ గజమాలతో కవ్వంపల్లిని ఘనంగా సన్మానం చేశారు. ముందుగా ఎమ్మెమల్యే కవ్వంపల్లి డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం చెరువుకట్ట నుండి కాంగ్రెస్ నేతలతో కలిసి భారీ ర్యాలీ పల్లెమీద చౌరస్తా వరకు చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ అమలుచేసిన ఆరుగ్యారెంటీ పథకాలలో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం పథకాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్ లక్ష్మీకిరణ్‌తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. అలా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్యశ్రీ రూ.10లక్షల పథకం పోస్టర్ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు నాపై నమ్మకంతో ఘనవిజయానికి కృషిచేసిన ప్రతి ఒక్కరికి జీవితాంతం రుణపట్టి ఉంటానని తెలిపారు. బిఆర్ఎస్ అవినీతి అరాచక పాలకు ప్రజలు బుద్ధిచేప్పాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీతోనే పేదప్రజల అభివృద్ధి చుందుతారని కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారన్నారు. నియోజకవర్గ అభివృద్ధితో పాటు పేదప్రజల కష్టాలను తీర్చేందుకు కృషిచేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరుగ్యారంటీలను అమలు పక్కా చేస్తామని హామీ ఇచ్చారు. బిఆర్ఎస్ పాలనలో ఆరోగ్యశ్రీ పథకాన్ని కేసీఆర్ నిర్వీర్యం చేశారని ఆరోపించారు. ప్రజా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని పైరది కారులను నమ్మకుండా, తనను నేరుగా వచ్చి కలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్‌గౌడ్, మండల అధ్యక్షుడు రవీంద్రచారి, నాయకులు గసిగంటి సంపత్, మర్రి ఓదెలు, రామిడి తిరుమల్‌రెడ్డి, చలిగంటి సంపత్, రేమిడి శ్రీనివాస్‌రెడ్డి, పుట్ట రంగస్వామి, ముక్కెర సతీష్, ఎడ్ల శ్రీధర్, ఎడ్ల సత్యనారాయణ, వెలిశెట్టి కిషోర్, చర్లపల్లి నరసయ్యగౌడ్, మందల సంపత్‌గౌడ్, రామగిరి సారయ్య, బుర్ర శ్రీకాంత్, సతీష్, గట్టు అశోక్, నాగయ్య, రాజయ్య, దూలం వీరాస్వామి, నల్లగొండ తిరుపతిగౌడ్, అభిరామ్, డాక్టర్ కిరణ్, వైద్యసిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.





## పచ్చలకట్ట సోమేశ్వర ఆలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతం

**భువనగిరి ప్రభాతవార్త:**
మై మాన్విత పచ్చలకట్ట సోమేశ్వర ఆలయంలో కార్తీకమాసం సందర్భంగా ఆదివారం సామూహిక సత్యనారాయణ వ్రతం ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆలయ పూజారి కప్పగంతుల నాగరాజు శర్మ సత్యనారాయణ స్వామి వ్రత విశిష్టతను ఐదు కథలను సవివరంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ దంపతులు కాలేరు లక్ష్మణ్ అర్చన, పాదరాజు రాఖేశ్ స్వాతి, పోతుగంటి వెంకటేశ్వర్లు భవాని, గురుస్వాములు, అయ్యప్ప స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీశ్రీ కళా వేదిక ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాలకు ప్రముఖులకు ఆహ్వానం


**మోత్కూర్ ప్రభాతవార్త:**
ఐఎస్ఓ గుర్తింపు పొందిన సాహిత్య, సాంస్కృతిక సంస్థ శ్రీశ్రీ కళా వేదిక తరుపున ఈ నెల 16, 17వ తేదీన శ్రీశ్రీ కళావేదిక చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ సారధ్యంలో శ్రీశ్రీ కళావేదిక జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెం నందు జరుగు కార్యక్రమానికి పలువురు ప్రముఖులు డాక్టర్ బాలకృష్ణ కుర్వే ఇండియన్ ఇనిస్ట్యూట్ ఫర్ పీస్ డిసర్మమెంట్ అండ్ ఎన్విరాన్మెంటల్ ప్రొటెక్షన్ నాగపూర్ అధ్యక్షులు, వట్టేపల్లి భారతి ప్రముఖ సామాజికవేత్త, ఉమ మహేశ్వర్ ఫిలిం సెన్సార్ బోర్డు మెంబర్, తుమ్మ సత్యనారాయణ మాజీ లైబ్రరీ అసోసియేట్ కార్యదర్శి ఆంధ్రప్రదేశ్, కొండ సహదేవ్ స్పెషల్ స్పోర్ట్స్ అకాడమీ మెంబర్‌ను శ్రీశ్రీ కలావేదిక తెలంగాణ యువజన అధ్యక్షులు కొంపల్లి నేతాజీ ఆహ్వానించి, వారి చేత ఆహ్వాన బ్రోచర్ ఆవిష్కరించారు.



# యాసంగి సాగుకు సన్నద్ధం

**మొదటిపేజి తరువాయి...**

ప్రతి యేటా మాదిరిగానే వరి ప్రధాన పంటగా వేసేందుకు రైతు సిద్ధం చేసుకుంటున్నారు. ఈ యేడు వర్షాలు సంవృద్ధిగా కురియడంతో చెరువులు,కుంటలు నిండు కుండాల తయారు అయ్యాయి. వ్యవసాయ శాఖ అధికారులు ఇప్పటికే పంటల సాగు ప్రణాళిక సిద్ధం చేసింది. గత యాసంగి కంటే కొద్దిగా పంటల సాగు పెరుగుతదనీ అంచనా వేశారు. అదేవిధంగా పంటల సాగుకు కావాల్సిన ఎరువులను సైతం అధికారులు అందుబాటులో ఉంచినట్లు చెబుతున్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటికి ధాన్యం కుప్పలు కనిపిస్తున్నప్పటికి, యాసంగి పనులను సైతం రైతు వేగవంతం చేశాడు. కోనరావుపేట మండలం మెట్ట ప్రాంతమైనప్పటికి అధికంగా వరి పంట సాగు పైనే రైతులు ఆసక్తి చూపుతున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా యాసంగిలో పంటల సాగు 1.83 ఎకరాల్లో చేస్తారనే అంచనా అధికారులు వేశారు. అందులో వరి పంట 1,73 ఎకరాలు, వేరుశనగ 392ఎకరాలు,పల్లి 65 ఎకరాలు, మక్క పంట 1014 ఎకరాలు, నువ్వులు 240 ఎకరాలు, ఆయిల్ ఫాం 687, పండలన తోటలు 5,467, పొద్దు తిరుగుడు 303 ఎకరాలు, కూరగాయలు 550 ఎకరాల్లో సాగు చేస్తారనే అంచనా వేశారు. అంతేకాకుండా ఎరువులు అందుబాటులో ఉండే ప్రణాళిక అధికారులు సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. వరి పంట సాగు ఎక్కువగా మండలంలోని నిమ్మపల్లి, కోనరావుపేట, వట్టిమల్ల, బావుసాయిపేట, మామిడిపల్లి, నిజామాబాద్, కనగర్తి గ్రామాల్లో రైతులు చేస్తుండగా, కూరగాలు ఎక్కువగా మంగళ్లపల్లి గ్రామంలో సాగు చేస్తుంటారు. మండలానికి నిమ్మపల్లి మూలవాగు ముఖ్య జలాశయమైనప్పటికి, యాసంగిలో మాత్రం ఎక్కువగా బోర్లు, బావుల పై ఆధారపడి పంటల సాగు చేస్తారు.



## 11 నుంచి 15 వరకు 52వ ఆల్ ఇండియా మైన్స్ రెస్క్యూ పోటీలు

**- పోటీ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి - డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ, చీఫ్ జడ్జి దన్బాద్ శ్యామ్ మిశ్రా**



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ దన్బాద్ వారి దిశా నిర్దేశంలో సింగరేణి సంస్థ ఈ నెల 11 నుంచి 15 వరకు మైన్స్ రెస్క్యూ పోటీలను ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లను చేయడం జరిగిందని డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ, చీఫ్ జడ్జ్ దన్బాద్ శ్యామ్ మిశ్రా తెలిపారు. 52వ ఆల్ ఇండియా మైన్స్ రెస్క్యూ పోటీల నిర్వహణపై ఆదివారం ఆర్జీ 2మైన్స్ రెస్క్యూ స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తాను వ్యవహరించడం జరుగుతుందని, ఈ పోటీలలో దేశ వ్యాప్తంగా 10 కోల్, 6 మెటల్ కంపెనీల నుంచి మొత్తం 25 జట్లు పాల్గొననున్నాయని తెలిపారు. పోటీలకు మొత్తం 175 మంది రెస్క్యూ సభ్యులు పాల్గొననున్నట్లు, ఇందులో హిందూస్తాన్ జింక్ లిమిటెడ్ సంస్థ నుంచి మహిళల రెస్క్యూ టీమ్ సభ్యులు పాల్గొనడం విశేషంగా చెప్పారు. ఈ పోటీల ముగింపు కార్యక్రమానికి సింగరేణి సిఅండ్ఎండి ఎన్.శ్రీధర్ అధ్యక్షతన ముఖ్య అతిథిగా డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ దన్బాద్ ప్రభాత్ కుమార్ పాల్గొంటున్నట్లు తెలిపారు. పోటీలకు డిఎంఎస్, డిడిఎంఎస్, ఎడిఎంఎస్ (ఓహెచ్) అధికారులు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరిస్తారని తెలిపారు. డిఎంఎస్ నాగేశ్వర్ రావు, డిఎంఎస్ సంజయ్ కుమార్, ఎడిఎంఎస్ (ఓహెచ్) డాక్టర్ జార్జ్‌జాన్, జిఎం సేఫ్టీ కార్పొరేట్ గురవయ్య, ఏరియా జిఎం ఎల్వి.సూర్యనారాయణ, జిఎం రెస్క్యూ వెంకటేశ్వర్లు, జిఎం రక్షణ ఆర్జీ రీజియన్ ఎస్.సాంబయ్య, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, రెస్క్యూ సూపరింటెండెంట్ మాధవ రావు, సీనియర్ పర్సనల్ అధికారి సురేందర్, రెస్క్యూ ఇన్‌స్ట్రక్టర్ భాస్కర్ రెడ్డి, తిరుపతి తదితరులున్నారు.






## మహలక్ష్మి పథకంద్వార ఉచిత మహిళలు ఉచిత ఆర్టీసీ బస్సును సద్వినియోం చేసుకొండి






**- జిల్లా అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్‌లాల్**

**మంథని - ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వార ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్‌లాల్ అన్నారు. ఆదివారం మంథని బస్టాండ్‌లో మహాలక్ష్మి పథకం కింద ఉచిత ఆర్టీసీ బస్సును ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామి మేరకు మహాలక్ష్మి పథకం ద్వార ఉచిత ఆర్టీసీ రవాణ మహిళలకు అవకాశం కల్పించిందని దీనిని మహిళలందరు ఉపయోగించుకోవాలన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే మహిళలు తప్పనిసరిగా గుర్తింపు కార్డును వెంటతీసుకరావాలన్నారు. అంతకు ముందు మంథని పట్టణంలోని మతాశిశు ఆరోగ్య కేంద్రంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద వైద్య ఖర్చులు రూ. 5లక్షల నుండి రూ.10లక్షలకు పెంచిన పథకాన్ని ఆయన ప్రారంబించారు. ప్రజలు ఈ పథకాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొండ శంకర్, కౌన్సిలర్లు పెంద్రు రమ సురేష్‌రెడ్డి, చొప్పకట్ల హన్మంతరావు, వైస్ ఎంపిపి కొమ్మిడి స్వరూప్‌రెడ్డి, పోతారం సర్పంచ్ జాగరి స్వప్న సదానందం, ఆర్టీసీ డిఎం రాజశేఖర్ ఎంఎఫ్ రామస్వామి, కాంగ్రెస నాయకులు ఆజీంఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్‌ను కలిసిన ముథోల్ ఎమ్మెల్యే

**- అరగంటకుపైగా భేటీ - ముథోల్‌తో బండి సంజయ్‌కు ప్రత్యేక అనుబంధం**

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్‌ను ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదివారం మధ్యాహ్నం కరీంనగర్ వచ్చిన రామారావు పటేల్ ఎంపీ కార్యాలయానికి వచ్చి సంజయ్‌తో అరగంటకు పైగా



సమావేశమయ్యారు. ముథోల్‌తో బండి సంజయ్‌కు మొదటి నుండి ప్రత్యేక అనుబంధముంది. భైంసా అల్లర్ల నేపథ్యంలో నియోజకవర్గంలోని హిందుత్వవాదులపై ఎంఐఎం మూకలు దాడులు చేసి పలు ఇండ్లను ధ్వంసం చేసిన సందర్భంలో బండి సంజయ్ పలుమార్లు అక్కడికి వెళ్లి హిందుత్వ వాదులకు అండగా నిలిచారు. బాధితులకు అన్ని రకాల సహాయ సహకారాలు అందించారు. ప్రజాసంగ్రామ యాత్రలో భాగంగా ముథోల్‌లో పాదయాత్ర చేయడంతోపాటు భారీ బహిరంగ సభ నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా హెలికాప్టర్‌లో ముథోల్ వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఎన్నికల్లో గెలిచి అసెంబ్లీలో ఎమ్మెల్యేగగా ప్రమాణ స్వీకారం చేసిన రామారావు పటేల్ మర్యాదపూర్వకంగా బండి సంజయ్‌ను కలిసి ధన్యవాదాలు తెలిపారు. పార్లమెంట్ సమావేశాలు సోమవారానికి వాయిదాపడిన నేపథ్యంలో కరీంనగర్ వచ్చిన బండి సంజయ్ ఆదివారం ఉదయం నుండి సాయంత్రం వరకు ఎంపీ కార్యాలయంలో గడిపారు. నియోజకవర్గంలోని పలువురు కార్యకర్తలను కలిశారు. అనంతరం ఎలాబతోరం, ఇరుకుల్ల వెళ్లారు. ఎలబోతారం పోలింగ్ బూత్ అధ్యక్షులు ఆడెపు శ్రీకాంత్ తండ్రి ఆడెపు సుధాకర్ మరణించడంతో వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఇరుకుల్లలో ఇటీవల మరణించిన బీజేపీ కార్యకర్త ఇగర్లు రవి కుటుంబాన్ని పరామర్శించారు.